- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

బుధవారం
30-09-2026

సంపుటి : 01 సంచిక :189 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE189 NAMASTEY MAHAAPRABHA

ఉగ్రవాదంపై భారత్ రెడ్‌లైన్

- అమెరికాకు జైశంకర్ పరోక్ష హెచ్చరిక
- ఉగ్రవాదంపై భారత్ వైఖరిలో రాజీ ఉండదన్న జైశంకర్
- భద్రతా ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తించాలి
- భారత్ సమస్యను అర్థం చేసుకోకపోతే ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం
- పాకిస్థాన్ నుంచి సరిహద్దు ఉగ్రవాదంపై ఆందోళన
- దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్
- భారత్-అమెరికా బంధంలో ఉగ్రవాదం కీలక అంశమన్న విదేశాంగ మంత్రి
- వాణిజ్య వివాదాలతోపాటు ఉగ్రవాదంపైనా భేదాభిప్రాయాలు
- ఉగ్రవాదంపై భారత్ పలుమార్లు ఆధారాలు సమర్పించిందన్న జైశంకర్
- భారత్-అమెరికా సంబంధాలు ముందుకు సాగాలని ఆకాంక్ష
- న్యూయార్క్‌లో ఏషియా సొసైటీ కార్యక్రమంలో వ్యాఖ్యలు



03

6 నెలలు రేషన్ తీసుకోకుంటే కార్డు హోల్డ్!

- అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా కొత్త విధానం
- 1.58 కోట్ల రేషన్ కార్డులు తాత్కాలికంగా నిలిపివేత
- ఆరు నెలలుగా సరుకులు తీసుకోని కార్డులపై చర్యలు
- లబ్ధిదారులకు మూడు నెలల గడువు
- నిరూపించుకుంటే మళ్లీ కార్డు యాక్టివేషన్
- బోగస్, డూప్లికేట్ కార్డుల ఏరివేతకు చర్యలు
- ఆధార్, ఈ-కేవైసీతో పీడీఎస్ డేటాబేస్ ప్రక్షాళన
- ఇప్పటికే 5.8 కోట్ల బోగస్ కార్డుల తొలగింపు
- చనిపోయిన వారి పేర్లను కూడా తొలగించే ప్రక్రియ
- రాష్ట్రాల వారీగా లబ్ధిదారుల వివరాల సేకరణ



03



ఫార్మా భూములు రైతులకే ఇవ్వాలి

- ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్న కేటీఆర్
- రైతులకు భూములు తిరిగి ఇవ్వకుండా ఫ్యూచర్ సిటీ పేరుతో విక్రయిస్తున్నారని ఆరోపణ
- ఎకరాకు రూ.4 కోట్ల చొప్పున అమ్మేందుకు సిద్ధమయ్యారని విమర్శ
- భూముల కోసం రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపణ
- ఫార్మాసిటీ భూములపై ప్రభుత్వం మాట తప్పిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజం
- రైతుల భూములను వారికి తిరిగి ఇవ్వాలని డిమాండ్
- రాహుల్‌గాంధీని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 29 మహాప్రభ

: హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను బాధిత రైతులకు తిరిగి ఇవ్వకుండా ఫ్యూచర్ సిటీ పేరుతో విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంగళవారం 'ఎక్స్' వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను బాధిత రైతులకు తిరిగి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. తమ భూములను తిరిగి ఇవ్వాలని రైతులు ఆందోళనలు చేస్తున్నారని,

-మిగతా 3 లో

తుమ్మిడిహట్టి అనుమతులకు చొరవ చూపండి

కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

- మహారాష్ట్రతో త్వరగా ఒప్పందం కుదిరేలా చూడాలి
- ఎఫ్ఆర్ఎల్ ం152 మీటర్ల వద్ద బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదన
- గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీటి తరలింపునకు అవకాశం
- పీఆర్ఎల్ఐఎస్, డిండి, సీతారామ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు కోరిన సీఎం
- సమ్మక్కసాగర్ ప్రాజెక్టు పెండింగ్ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- కృష్ణా జలాల పర్యవేక్షణకు టెలీమెట్రీ ఏర్పాట్లు వేగవంతం చేయాలి
- తొలి దశ టెలీమెట్రీ కోసం రూ.4.15 కోట్లు ఇప్పటికే జమ చేసిన తెలంగాణ ప్రభుత్వం

తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రతో త్వరగా అంగీకారం కుదిరేలా చొరవ తీసుకుని అనుమతులు ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమావేశమైన సీఎం.. కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. ఎఫ్ఆర్ఎల్ ం152 మీటర్ల స్థాయిలో తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించే అవకాశం ఉంటుందని, తద్వారా విద్యుత్ వినియోగం, వ్యయం తగ్గుతాయని వివరించారు. పాలమూరు--రంగారెడ్డి, డిండి, సీతారామసాగర్, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, సమ్మక్కసాగర్‌కు పెండింగ్ అనుమతులు త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కృష్ణా జలాల పర్యవేక్షణకు కేఆర్ఎంబీ ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ ఏర్పాట్లను వేగవంతం చేయాలని కోరారు. తొలి దశ టెలీమెట్రీ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.4.15 కోట్లు జమ చేసిందని తెలిపారు.

03





03

పాక్ ఎయిర్‌స్పేస్‌కు భారత్ గుడ్‌బై..

- చైనా నుంచి కొత్త మార్గంలో విమాన ప్రయాణం
- చైనా జిన్‌జియాంగ్ ఎయిర్‌స్పేస్‌పై భారత్ దృష్టి
- ఏడాదిగా కొనసాగుతున్న భారత్-చైనా సంప్రదింపులు
- పాక్ ఆంక్షలతో పెరిగిన విమానాల ప్రయాణ దూరం
- విమానయాన సంస్థలపై పెరుగుతున్న అదనపు భారం
- ప్రత్యామ్నాయ ఎయిర్‌స్పేస్ రూట్ల కోసం భారత్ అన్వేషణ
- రష్యా విమానానికి గగనతల అనుమతి నిరాకరణ
- రూప్‌పూర్ అణు కేంద్రానికి యురేనియం సరఫరా
- సాంకేతిక కారణాలతోనే అనుమతి ఇవ్వలేదన్న పాక్

బ్యాంకాక్‌లో వరద బీభత్సం..



03

9 శాతం మంది విద్యార్థుల్లో ఆత్మహత్య ఆలోచనలు

- ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల మానసిక స్థితిపై ఎన్‌టీఎఫ్ సర్వే
- 2.43 లక్షల మంది విద్యార్థుల అభిప్రాయాల సేకరణ
- 9 శాతం మందికి తరచూ ఆత్మహత్య ఆలోచనలు వస్తున్నట్లు వెల్లడి
- 15 శాతం మంది విద్యార్థులు తీవ్ర బాధను ఎదుర్కొన్నట్లు గుర్తింపు
- 34 శాతం మంది క్యాంపస్‌లో తాము బయటి వ్యక్తులమనే భావనలో
- 32 శాతం విద్యాసంస్థల్లో కౌన్సెలింగ్ సేవలు లేవని నివేదిక
- కుల వివక్ష, లైంగిక వేధింపులు సహా పలు అంశాలపై ఆందోళనలు
- అక్టోబర్ 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న ఎన్‌టీఎఫ్

దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిస్థితులపై సుప్రీంకోర్టు నియమించిన నేషనల్ టాస్క్ ఫోర్స్ నిర్వహించిన సర్వేలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. సుమారు 2.43 లక్షల మంది విద్యార్థులను ప్రశ్నించగా.. దాదాపు 9 శాతం మంది గత ఏడాది నుంచి తరచూ ఆత్మహత్య ఆలోచనలు వచ్చినట్లు వెల్లడించారు. మరో 15 శాతం మంది గత ఆరు నెలల్లో తీవ్ర విచారం, ఆందోళన వంటి భావోద్వేగాలను ఎదుర్కొన్నట్లు తెలిపారు. క్యాంపస్‌లో తాము బయటి వ్యక్తులుగా భావిస్తున్నామని 34 శాతం మంది పేర్కొనగా.. 32 శాతం విద్యాసంస్థల్లో కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో లేవని సర్వే వెల్లడించింది. కుల వివక్ష, సామాజిక అసమానతలు, లైంగిక వేధింపులు వంటి అంశాలు కూడా విద్యార్థుల మానసిక పరిస్థితిపై ప్రభావం చూపుతున్నట్లు నివేదికలో ప్రస్తావించారు. అక్టోబర్ 31న ఎన్‌టీఎఫ్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనుంది.

03



నేడు సిరిసిల్లలో సీఎం భారీ బహిరంగ సభ

సీఎంగా తొలిసారి సిరిసిల్లకు రేవంత్ రెడ్డి..



- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- రూ.345.78 కోట్ల పనులకు సిఎం శ్రీకారం
- బహిరంగ సభపై సర్వత్రా నెలకొన్న ఆసక్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 29 మహాప్రభ

తెలంగాణ రాజకీయాల్లో సిరిసిల్ల ఇప్పుడు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నేడు సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి సిరిసిల్లకు రావడం ఒకవైపు అయితే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించనుండటం మరోవైపు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో విద్య, ఆలయ అభివృద్ధి, పరిపాలనా మౌలిక వసతులు, మహిళా సాధికారత, నేతన్నల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు ఉన్నాయి. సిరిసిల్లకు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా సుమారు రూ.345.78 కోట్ల

-మిగతా 3 లో



03

సిరీస్‌పై గిల్ సేన నజర్

- నేడు వెస్టిండీస్‌తో రెండో వన్డే
- సిరీస్ కైవసం చేసుకోవడమే లక్ష్యం
- మధ్యాహ్నం 2 గంటల నుంచి మ్యాచ్
- తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం
- కోహ్లీ, గిల్ శతకాలతో చెలరేగిన భారత్
- 296 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించిన జట్టు
- కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లతో అదుర్స్
- సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశం
- బ్యాటింగ్ విభాగంలో మార్పులు లేనట్టే
- రెండో మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించాలని గిల్ సేన
- వెస్టిండీస్‌కు సిరీస్ సమం చేసేందుకు కీలక పోరు



పేదల కన్నీటికి విలువ కట్టలేం..

- ఏడాదిలోపే ఇందిరమ్మ ఇళ్ల తాళాలు అందిస్తాం
- ఎదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం
- డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 29 మహాప్రభ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టం తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వమని, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదవాడు తన జీవితకాలంలో ఒక్కసారైనా సొంత ఇంటిని చూసుకోవాలన్న ఆకాంక్షను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్యూఆర్/కోర్ ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల

-మిగతా 3 లో

రష్యాలో కూలిన మిలిటరీ విమానం..



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 మహాప్రభ
రష్యాకు చెందిన మిలిటరీ విమానం కూలిన ఘటనలో ఆరుగురు మృతిచెందారు. మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన మంగళవారం రష్యాలోని అముర్ ప్రాంతంలోని క్రాస్నోయారోవో అనే ప్రాంతంలో జరిగినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. సెప్టెంబర్ 29, మంగళవారం టీయూ95 ఎంఎస్ బాంబర్ అనే యుద్ధ విమానం కూలిపోయిందని రష్యా తెలిపింది.ఇది శిక్షణ విమానం. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఏడుగురు ఉన్నారు. విమానం బయల్దేరిన కొద్దిసేపటికే నిర్మానుష్య ప్రాంతంలో కుప్పకూలిపోయింది. దీంతో విమానంలోని ఆరుగురు మరణించగా.. ఒకరు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ప్రారంభించాయి. గాయపడిన ఒక్కరిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విమానం కూలడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని రష్యా అధికారులు వెల్లడించారు.

ఢిల్లీ ఎయిర్‌పోర్టులో డ్రోన్లు, డ్రోన్ పార్ట్స్ స్వాధీనం..

- అక్రమంగా తీసుకెళ్తుండగా పట్టుకున్న కస్టమ్స్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 మహాప్రభ
అక్రమంగా తరలిస్తున్న డ్రోన్లు, డ్రోన్ విడిభాగాలను ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ముగ్గురు భారతీయ ప్యాసింజర్ల దగ్గర నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు. వీరు హాంకాంగ్ నుంచి వియత్నం ద్వారా ఢిల్లీ చేరుకున్నారు. సెప్టెంబర్ 25న, టెర్మినల్-3 వద్ద తనిఖీలు నిర్వహించగా ఇవి భారీ స్థాయిలో పట్టుబడ్డాయి. 11 రోబోటిక్స్ డ్రోన్స్, అడాప్టర్స్, యూఎస్‌బీ ఛార్జర్స్, 60 ప్రొపెల్లర్స్, 10 కెమెరా ఎక్విప్డ్ జింబాల్స్ సహా మరికొన్ని ఎలక్ట్రానిక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అలాగే, ఒక ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇవి రెగ్యులర్ యూజ్ ఐటమ్స్ కావని అక్కడి అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిలో కొన్ని ప్రొఫెషనల్, డిఫెన్స్ గ్రేడ్ యూఏవీల ఉన్నాయి. అలాగే, థర్మల్ ఇమేజింగ్, లేజర్ రేంజ్ ఫైండర్ క్యాపబులిటీస్ కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ రకమైన డ్రోన్లు వాడాలంటే వీటిని డీజీసీఏ దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. వీటన్నింటి మార్కెట్ విలువ రూ.కోటి పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలిపారు. ఒక స్నేహితుడి కోసం ఈ డ్రోన్లు తెచ్చామని ప్యాసింజర్లు చెప్పినట్లు అధికారులు అన్నారు. అయితే, ఈ వివరాల్ని విమాన ప్రయాణానికి ముందు కస్టమ్స్ అధికారులకు వెల్లడించలేదన్నారు. ప్రస్తుతం ఈ అంశంపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామన్నారు. ఇంతకుముందు కూడా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో రూ.కోటిన్నర విలువైన గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

టెన్త్, ఇంటర్ అర్హతతో రైల్వే జాబ్స్..

- 1688 ఉద్యోగాలకు నోటిఫికేషన్..!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 మహాప్రభ
రైల్వే లో కొలువు సాధించాలనుకునే నిరుద్యోగులకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ శుభవార్త అందించింది. నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో 1,688 పోస్టుల భర్తీకి తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. పదోతరగతి, ఇంటర్మీడియట్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఈ నోటిఫికేషన్ ద్వారా ట్రైన్ క్లర్క్ , టికెట్ క్లర్క్, అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ వంటి వివిధ పోస్టులను భర్తీ చేయనున్నారు.ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలని ఆర్ఆర్‌బీ స్పష్టంచేసింది. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 15 నుంచి నవంబర్ 13 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (సీబీటీ-1, సీబీటీ-2) నిర్వహించి, మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్ తీతీఝుజూజూశ్రీఎ.స్ట్రశీఙ.అఅ సందర్శించాలని అధికారులు సూచించారు. అర్హులైన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రాబోయే నెలల్లో భారీ ఆహార సంక్షోభం!

- విదేశాంగ మంత్రి జైశంకర్ హెచ్చరిక



న్యూయార్క్ సెప్టెంబర్ 29 మహాప్రభ
రాబోయే నెలల్లో ప్రపంచం భారీ ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉన్నదని విదేశాంగ మంత్రి ఎన్ జైశంకర్ మంగళవారం హెచ్చరించారు. ఎరువుల కొరత, ధాన్యం రవాణాకు అంతరాయాలు, సూపర్ ఎల్ నినో ముప్పుతో పాటు ఉక్రెయిన్, గల్ఫ్‌లోని యుద్ధాలు గ్లోబల్ సౌత్ దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన అన్నారు. న్యూయార్క్‌లో ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ, రెండు యుద్ధాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు.ముఖ్యంగా ఇంధనరంగంపై భారత్ ఆందోళనగా ఉందని, మార్కెట్ చాలా ఒత్తిడితో ఉందని పేర్కొన్నారు. చమురు సరఫరాలతో రాజకీయాలు ముడిపెడితే ధరలు పెరుగుతాయని జైశంకర్ అన్నారు. ఇది మరింత సమస్యకు దారి తీస్తున్నదని చెప్పారు.

18 ఏండ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం?

- ప్రత్యేక చట్టాలపై సుప్రీంకు కేంద్రం హామీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 మహాప్రభ
: దేశంలో 18 ఏండ్లలోపు వినియోగదారులకు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షలు విధించే అవకాశం ఉంది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు భారత చట్టాలను, ముఖ్యంగా మైనర్ల విషయంలో పాటించేలా ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చే విషయాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు కోరింది. పిటిషనర్ తరఫున వాదించిన హెచ్ఎస్ పూల్కా, కేంద్రం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 18 ఏండ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా కంపెనీలతో చట్టబద్ధమైన ఒప్పందాలు చేసుకోరాదని, అటువంటి ఒప్పందాలను నివారించడానికి ప్లాట్‌ఫారాలు రక్షణ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టుకు తెలిపారు.అంతేకాకుండా కేవలం కంపెనీలను స్వచ్ఛందంగా బాలల భద్రతా చర్యలను పాటించమని కోరడానికి బదులుగా, సోషల్ మీడియా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల కోసం చట్టబద్ధంగా కట్టుబడి ఉండే నిబంధనలను రూపొందించడాన్ని ప్రభుత్వం పరిగణించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ అంశాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఈ నిబంధన కేవలం మార్గదర్శకంగా మిగిలిపోకుండా చట్టబద్ధమైన బలాన్ని కలిగి ఉండాలని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు పిల్లలకు సంబంధించి భారతీయ చట్టాలను వాస్తవంగా పాటిస్తున్నాయా, లేదా అని కేంద్రం నిర్ధారించుకోవాలని జస్టిస్ బాగ్చి కోరారు.

కేరళలో కాంగ్రెస్‌కు షాక్!..

-స్థానిక ఎన్నికల్లో చేదు ఫలితాలు
-ఏడు సిట్టింగ్ స్థానాల్లో ఓటమి



తిరువనంతపురం,సెప్టెంబర్ 29 మహాప్రభ
కేరళలో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కూడా కాకుండానే కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీకి ప్రజలు షాక్ ఇచ్చారు. 38 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో అధికార యూడీఎఫ్ ఏడు సిట్టింగ్ స్థానాలను కోల్పోయింది. మొత్తంగా యూడీఎఫ్ 19, ఎల్డీఎఫ్ 18, ఎన్డీఏ ఒక స్థానంలో గెలుపొందాయి. విపక్ష ఎల్డీఎఫ్ గతంలో కంటే మూడు స్థానాలను అధికంగా గెల్చుకుంది.

పాలక్కాడ్‌లో యూడీఎఫ్‌కు ఎదురుదెబ్బ
పాలక్కాడ్ జిల్లాలోని చిట్టూరు మున్సిపాలిటీలో అధికార యూడీఎఫ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. యూడీఎఫ్‌కు చెందిన సుమేశ్ అచ్చుతన్ అసెంబ్లీకి ఎన్నిక కావడంతో జరిగిన ఎన్నికలో ఇక్కడ ఎల్డీఎఫ్ విజయం సాధించింది. త్రిక్కోడితానంలో కూడా ఎల్డీఎఫ్ అనూహ్య విజయాన్ని సాధించింది. ఈ విజయాలతో అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత ఎల్డీఎఫ్ పుంజుకుంటున్నదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. అలాగే యూడీఎఫ్ గెలిచిన పలు సీట్లలో కూడా ఓట్ల మార్జిన్ గణనీయంగా తగ్గడం మరో కోణాన్ని చూపిస్తున్నది. కోజికోడ్ కార్పొరేషన్‌లో కుట్టిచిరను గతంలో పెరంబాకు చెందిన ఐయూఎంఎల్ ఎమ్మెల్యే ఫాతిమా తాహ్లియా ప్రాతినిధ్యం వహించే వారు. కాగా, తమ సంస్థాగత, రాజకీయ పునరుద్ధరణ ప్రారంభమైందని ఎల్డీఎఫ్ భావిస్తున్నది.

అక్టోబర్‌లో సిమెంట్ ధరలకు రెక్కలు!



న్యూఢిల్లీ సెప్టెంబర్ 29 మహాప్రభ
సిమెంట్ కంపెనీలు అక్టోబర్‌లో బస్తా ధరలను రూ.5-20 పెంచే అవకాశం ఉన్నదని సెంట్రమ్ బ్రోకింగ్ వెల్లడించింది. ఈ నెలలో భారత్‌లో బస్తా సిమెంట్ ధర సగటున రూ.7 పెరిగి రూ.356కు చేరుకొన్న నేపథ్యంలో ఈ అంచనా వెలువడింది.దక్షిణాదిలో బ్యాగ్‌కు రూ.11, మధ్య, తూర్పు, ఉత్తర భారతంలో రూ.5, పశ్చిమ భారతాన రూ.9 మేర ధరలు పెరిగే అవకాశం ఉన్నది. డిమాండ్ రికవరీ, డీలర్ ఆమోదంపై సిమెంట్ ధరల పెరుగుదల ఆధారపడి ఉంటుంది.

సహచరుడి కాల్పులు..

నలుగురు సీఐఎస్ఎఫ్ జవాన్లు మృతి



కథువా:సెప్టెంబర్ 29 మహాప్రభ
తోటి జవాన్ జరిపిన కాల్పుల్లో నలుగురు సీఐఎస్ఎఫ్ సిబ్బంది మృతి చెందిన ఘటన జమ్ము కశ్మీర్‌లోని కథువా జిల్లాలో జరిగింది. సేవా 2 హైడల్ పవర్ ప్రాజెక్టు వద్ద క్యాంప్‌లో విధులు మారుతుండగా సీఐఎస్ఎఫ్ జవాన్‌ల మధ్య వివాదం ఏర్పడింది. దీంతో ఒక జవాన్ మిగిలిన వారిపై కాల్పులు జరపడంతో నలుగురు తీవ్రంగా గాయపడి మరణించారు. మృతులలో అసిస్టెంట్ కమాండెంట్, ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు.మరోవైపు అరుణాచల్‌ప్రదేశ్‌లోని చాంగ్‌లాంగ్ జిల్లాలో భారత్-మయన్మార్ సరిహద్దు సమీపంలో అస్సాం రైఫిల్స్ పెట్రోలింగ్ బృందంపై మిలిటెంట్లు దాడి చేశారు. మంగళవారం ఉదయం సుమారు 6:30 గంటలకు నాపాంగ్ సర్కిల్‌లోని నాపాంగ్ నాలా సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో ఓ జవాన్ మృతి చెందగా, మరో నలుగురు గాయపడ్డారు.

పేపర్లలో వ్యాసాలు రాయడం కాదు.. నిరసనల్లో పాల్గొనండి..

-శశిథరూర్‌కు ఖర్గే సూచన



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 మహాప్రభ
ఇంగ్లీష్ పేపర్లలో వ్యాసాలు రాయడం కాకుండా.. కాంగ్రెస్ పార్టీ చేపట్టే నిరసనల్లో కూడా పాల్గొనాలని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్‌కు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) మీటింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, శశి థరూర్ వంటి నేతలు హాజరయ్యారు.సర్ అంశం, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా సహా పలు తాజా రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ వ్యూహాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకత్వానికి శశిథరూర్ కీలక సూచన చేశారు. గాంధీ జయంతి రోజు, అక్టోబర్ 2న న్యూఢిల్లీలో పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టాలని సూచించారు. దీనికి మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఎప్పుడూ ఆంగ్ల పత్రికలలో వ్యాసాలు రాయడం మాత్రమే కాకుండా.. కాంగ్రెస్ చేపట్టే నిరసనల్లో కూడా పాల్గొనాలని సూచించారు. ఈ విషయలో ఇద్దరి మధ్యా చిన్న వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. అలాగే, ఇటీవల ఖర్గే పాల్గొన్న ఒక మీటింగ్‌లో వేదికను పసుపు నీళ్లతో శుభ్రం చేసినందుకు బీజేపీపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ విషయంలో కాంగ్రెస్‌లోని సీనియర్ నాయకులు సరిగ్గా స్పందించలేదని ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేశారు. సీడబ్ల్యూసీ మీటింగ్‌లో ఈ విషయంపై ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తనకు చాలా మంది కాంగ్రెస్ నాయకులు మద్దతు ఇవ్వలేదని, సరైన రీతిలో స్పందించలేదని ఆయన అన్నారు. ఇక.. శశి థరూర్ అంశానికి సంబంధించి ఆయన వివిధ ఆంగ్ల పత్రికలకు నిత్యం వ్యాసాలు రాస్తుంటారనే సంగతి తెలిసిందే.ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, కొన్ని సూచనలు చేస్తూ ఆయన వ్యాసాలు రాస్తుంటారు. కొన్నిసార్లు కాంగ్రెస్ పార్టీకి, నాయకులకు కూడా చురకలు అంటిస్తుంటారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా తన అభిప్రాయాల్ని చెబుతుంటారు.

నమస్తే మహాప్రభ

జనరల్ న్యూస్

MAHAA PRABHA NEWS

PAGE NUMBER 03

బుధవారం 30-09-2026

WWW.MAHAAPRABHA.COM తెలుగు దినపత్రిక

ఉగ్రవాదంపై భారత్ రెడ్‌లైన్

- అమెరికాకు జైశంకర్ పరోక్ష హెచ్చరిక
- ఉగ్రవాదంపై భారత్ వైఖరిలో రాజీ ఉండదన్న జైశంకర్
- భద్రతా ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తించాలి
- భారత్ సమస్యను అర్థం చేసుకోకపోతే ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం
- పాకిస్థాన్ నుంచి సరిహద్దు ఉగ్రవాదంపై ఆందోళన
- దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్
- భారత్-అమెరికా బంధంలో ఉగ్రవాదం కీలక అంశమన్న విదేశాంగ మంత్రి
- వాణిజ్య వివాదాలతోపాటు ఉగ్రవాదంపైనా భేదాభిప్రాయాలు
- ఉగ్రవాదంపై భారత్ పలుమార్లు ఆధారాలు సమర్పించిందన్న జైశంకర్
- భారత్-అమెరికా సంబంధాలు ముందుకు సాగాలని ఆకాంక్ష
- న్యూయార్క్‌లో ఏషియా సొసైటీ కార్యక్రమంలో వ్యాఖ్యలు

న్యూఢిల్లీ



భారత్–అమెరికా సంబంధాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పై భారత్ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తించకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్పష్టంచేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్' గీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ పట్ల అమెరికా సానుకూల ధోరణి కనబరుస్తున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఉన్నతస్థాయి సమావేశాల అనంతరం న్యూయార్క్‌లో 'ఏషియా సొసైటీ' నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోందంటూ పాకిస్థాన్ పేరును ప్రస్తావించకుండానే జైశంకర్ దుయ్యబట్టారు. అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుందని అన్నారు. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే సంబంధాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. భారత్–అమెరికా సంబంధాలను ప్రభావితం చేసే అంశాల్లో వాణిజ్య, టారిఫ్ వివాదాలతోపాటు ఉగ్రవాదం కూడా ప్రధానమైనదని జైశంకర్ చెప్పారు. భారత్–అమెరికా బంధం భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నప్పటికీ, పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో వాస్తవిక దృక్పథంతో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పొరుగు దేశం నుంచే మద్దతు అందుతోందని నిరూపించేందుకు భారత్ పదేపదే తగిన ఆధారాలను సమర్పించిందని ఆయన గుర్తుచేశారు.

6 నెలలు రేషన్ తీసుకోకుంటే కార్డు హోల్డ్!

- అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా కొత్త విధానం
- 1.58 కోట్ల రేషన్ కార్డులు తాత్కాలికంగా నిలిపివేత
- ఆరు నెలలుగా సరుకులు తీసుకోని కార్డులపై చర్యలు
- లబ్ధిదారులకు మూడు నెలల గడువు
- నిరూపించుకుంటే మళ్లీ కార్డు యాక్టివేషన్
- బోగస్, డూప్లికేట్ కార్డుల ఏరివేతకు చర్యలు
- ఆధార్, ఈ-కేవైసీతో పీడీఎస్ డేటాబేస్ ప్రక్షాళన
- ఇప్పటికే 5.8 కోట్ల బోగస్ కార్డుల తొలగింపు
- చనిపోయిన వారి పేర్లను కూడా తొలగించే ప్రక్రియ
- రాష్ట్రాల వారీగా లబ్ధిదారుల వివరాల సేకరణ



న్యూఢిల్లీ

రేషన్ కార్డుల ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బోగస్, డూప్లికేట్, అనర్హులైన లబ్ధిదారులను తొలగించే ప్రక్రియను మరింత వేగవంతం చేయనుంది. ఇందులో భాగంగా ఆరు నెలలుగా రేషన్ సరుకులు తీసుకోని కార్డులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అక్టోబర్ 1 నుంచి ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు ఓ ప్రముఖ జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ క్రమంలో సుమారు 1.58 కోట్ల రేషన్ కార్డులను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నకిలీ, డూప్లికేట్ కార్డులతో పాటు మరణించిన వ్యక్తుల పేర్లతో కొనసాగుతున్న కార్డులు, అనర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. ఆధార్ అనుసంధానం, డిజిటలైజేషన్, ఈ-కేవైసీ వంటి విధానాల ద్వారా పీడీఎస్ డేటాబేస్‌ను ప్రక్షాళన చేస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నవంబర్ 2024 నాటికి డీడూప్లికేషన్, బయోమెట్రిక్ సీడింగ్, ఈ-కేవైసీ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 5.8 కోట్ల బోగస్ రేషన్ కార్డులను తొలగించినట్లు కేంద్ర ఆహార శాఖ వెల్లడించింది. అయితే ఆరు నెలలుగా రేషన్ తీసుకోని కార్డులను వెంటనే పూర్తిగా రద్దు చేయబోరని తెలుస్తోంది. ముందుగా వాటిని తాత్కాలికంగా డీయాక్టివేట్ చేయనున్నారు. ఇలా కార్డు నిలిపివేసిన లబ్ధిదారులకు తాము నిజమైన అర్హులమేనని నిరూపించుకునేందుకు మూడు నెలల సమయం ఇవ్వనున్నట్లు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపినట్లు సమాచారం. ఈ వ్యవధిలో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి అర్హతను నిర్ధారించుకుంటే కార్డును మళ్లీ యాక్టివేట్ చేయనున్నారు. ప్రస్తుతం ఈ ప్రక్రియకు సంబంధించి రాష్ట్రాల వారీగా వివరాలను కేంద్రం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

పాక్ ఎయిర్‌స్పేస్‌కు భారత్ గుడ్‌బై..

న్యూఢిల్లీ



సుదూర ప్రాంతాలకు భారత్ నుంచి వెళ్లే విమానాలు గతంలో పాకిస్తాన్ గగనతలాన్ని ఉపయోగించుకునేవి. పాక్ గగనతలం మీదుగా కొన్ని గమ్యస్థానాలకు భారత విమానాలు రాకపోకలు సాగించేవి. అయితే ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాల నేపథ్యంలో పాకిస్తాన్ తరచూ తన ఎయిర్‌స్పేస్‌ను మూసివేస్తోంది. దీంతో భారత్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ విమానయాన మార్గాలను భారత్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతంలోని ఎయిర్‌స్పేస్ మార్గాన్ని పరిశీలిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తోంది. ఈ అంశంపై చైనాతో భారత్ కొంతకాలంగా చర్చలు జరుపుతోంది. కేంద్ర విమానయాన శాఖ సూచన మేరకు భారత విదేశీ వ్యవహారాల శాఖ చైనాతో ఏడాది కాలంగా సంప్రదింపులు కొనసాగిస్తోంది. భారత్–పాక్ మధ్య విభేదాల నేపథ్యంలో భారత విమానాలకు పాకిస్తాన్ ఎయిర్‌స్పేస్ మూసివేసింది. దీంతో భారత్ నుంచి వెళ్లే లేదా భారత్‌కు వచ్చే విమానాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల విమానాల ప్రయాణ దూరం పెరుగుతోంది. ప్రయాణ సమయం కూడా ఎక్కువవుతోంది. విమానయాన సంస్థలకు ఇంధన వినియోగం, నిర్వహణ తదితర ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ గగనతలంపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఎయిర్‌స్పేస్ రూట్లను అందుబాటులోకి తీసుకురావడానికి భారత్ ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు పాకిస్తాన్ ఎయిర్‌స్పేస్‌కు సంబంధించి తాజాగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యాకు చెందిన అణు ఇంధనంతో కూడిన విమానం బంగ్లాదేశ్ వెళ్లేందుకు పాకిస్తాన్ గగనతలాన్ని ఉపయోగించుకోవాలని భావించింది. అయితే ఇందుకు పాకిస్తాన్ అనుమతి నిరాకరించినట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లోని రూప్‌పూర్ అణు విద్యుత్ కేంద్రానికి అవసరమైన అణు ఇంధనం, సాంకేతిక సహకారం అందించేందుకు రష్యా విమానం వెళ్లాల్సి ఉంది.రష్యాకు చెందిన ఈ కార్గో విమానంలో యురేనియం ఉన్నట్లు సమాచారం. విమానం తమ గగనతలం మీదుగా వెళ్లేందుకు పాక్ అనుమతి ఇవ్వలేదు. అయితే కొన్ని సాంకేతిక, అనుమతి, నిర్వహణపరమైన కారణాల వల్లే రష్యా విమానానికి అనుమతి నిరాకరించాల్సి వచ్చిందని పాకిస్తాన్ ఆ తర్వాత ప్రకటించింది.

బ్యాంకాక్‌లో వరద బీభత్సం..

బ్యాంకాక్



భారీ వర్షాలతో బ్యాంకాక్‌లోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో వరద నీటిలోనే స్థానికులు తమ రోజువారీ అవసరాలను తీర్చుకునేందుకు వినూత్నంగా తేలియాడే మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. షాపింగ్ మాల్ సమీపంలో నీట మునిగిన వీధిలో చిన్న పడవలు, తేలియాడే వేదికలు, ఫోమ్ బాక్స్‌లపై చేపలు, కూరగాయలు మొదలైనవాటిని విక్రయిస్తున్నారు. వరదనీటిలో కొందరు నడుచుకుంటూ మార్కెట్‌కు చేరుకుంటుండగా, మరికొందరు చిన్న పడవలు, తెప్పల సాయంతో తాత్కాలిక దుకాణాల వద్దకు వెళ్లి, వస్తువులు కొనుగోలు చేస్తున్నారు.

9 శాతం మంది విద్యార్థుల్లో ఆత్మహత్య ఆలోచనలు

ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల మానసిక స్థితిపై ఎన్‌టీఎఫ్ సర్వే

2.43 లక్షల మంది విద్యార్థుల అభిప్రాయాల సేకరణ

9 శాతం మందికి తరచూ ఆత్మహత్య ఆలోచనలు వస్తున్నట్లు వెల్లడి

15 శాతం మంది విద్యార్థులు తీవ్ర బాధను ఎదుర్కొన్నట్లు గుర్తింపు

34 శాతం మంది క్యాంపస్‌లో తాము బయటి వ్యక్తులమనే భావనలో

32 శాతం విద్యాసంస్థల్లో కౌన్సెలింగ్ సేవలు లేవని నివేదిక

కుల వివక్ష, లైంగిక వేధింపులు సహా పలు అంశాలపై ఆందోళనలు

అక్టోబర్ 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న ఎన్‌టీఎఫ్



న్యూఢిల్లీ: దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లోని విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. అయితే దీనికి గల కారణాలను అన్వేషించేందుకు సుప్రీంకోర్టు నియమిత ప్యానల్ విద్యార్థులపై సర్వే చేపట్టింది. సూసైడ్ ఆలోచనలు(ప్రాబబిలిటీ ఆఫ్ సూసైడల్ థాట్స్)తో సతమతం అవుతున్న విద్యార్థుల సంఖ్య 9 శాతంగా ఉన్నట్లు దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వే ఆధారంగా వెల్లడైనట్లు సుప్రీం నియమిత ప్యానెల్ తెలిపింది. ఇక ఉన్నత విద్యా సంస్థల్లో సుమారు 15 శాతం మంది విద్యార్థులు గత ఆరు నెలల్లో కొన్ని సందర్భాల్లో అత్యంత సంతోషాన్ని, కొన్ని సందర్భాల్లో బాధను ఎదుర్కొన్నట్లు సర్వేలో తేల్చారు. సర్వేకు చెందిన వివరాలను ఓ మీడియా సంస్థ సేకరించింది. విద్యార్థుల్లో ఉన్న మానసిక ఆందోళనలను తగ్గించేందుకు, వారిలో ఆత్మహత్య ఆలోచనల్ని తగ్గించేందుకు సర్వే ద్వారా వివరాలను సేకరించారు. నేషనల్ టాస్క్ ఫోర్స్ దీనిపై నివేదికను తయారు చేసింది. అక్టోబర్ 31వ తేదీన ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.ఇటీవల ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే విద్యా సంస్థల్లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గతంలోనూ సుప్రీం నియమిత ప్యానెల్ ఓ తాత్కాలిక రిపోర్టును సమర్పించింది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారిలో సామాజిక అసమానతలు ఉన్నాయని, ఇక మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో లైంగిక వేధింపులు ఎక్కువగా ఉన్నట్లు ఆ రిపోర్టులో తెలిపారు. మెడికల్, లా, స్టేట్ యూనివర్సిటీల్లోని బోధనా సిబ్బందిలో లింగ వ్యత్యాసం ఉందన్నారు. నీట్ యూజీ, జేఈఈ ర్యాంకుల్లో కులం ఆధారంగా గుర్తింపు, కుల వివక్ష, కులం పేరుతో అవమానాలు, అడ్మిషన్ సమయంలో కుల ప్రస్తావన లాంటి అంశాల వల్ల విద్యార్థుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఆ రిపోర్టులో తెలిపారు. ఎన్‌టీఎఫ్ రిపోర్టు ప్రకారం సుమారు 2.43 లక్షల మంది విద్యార్థులను సర్వేలో భాగంగా ప్రశ్నించారు. దీంట్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీకి చెందిన 67 శాతం మంది ఉన్నారు. అయితే వీరిలో 34 శాతం మంది క్యాంపస్‌లో బయటి వ్యక్తులు ఫీలవుతున్నట్లు చెప్పారు. సుమారు 15 శాతం మంది విద్యార్థులు గత ఆరు నెలలుగా బాధకు గురైనట్లు పేర్కొన్నారు. కొన్ని వారాల పాటు ఆందోళనతో ఉన్నట్లు విద్యార్థులు చెప్పారు. ఆత్మహత్య చేసుకోవాలన్న భావనలను గత ఏడాది నుంచి తరుచూ వస్తున్నట్లు సుమారు 9 శాతం మంది పేర్కొన్నారు. ఇక విద్యాసంస్థల్లో ఎదురయ్యే పరిస్థితిని చక్కదిద్దేందుకు 56 శాతం యాజమాన్యాలు సమర్థంగా ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. 32 శాతం విద్యా సంస్థల్లో కౌన్సిలింగ్ సేవలు లేనట్లు తెలిసింది. గత కొన్ని నెలలుగా ఎన్టీఎఫ్ సుమారు 19 విద్యా సంస్థలతో 30 మీటింగ్‌లు నిర్వహించింది. ఢిల్లీ, ఎన్సీఆర్, తమిళనాడు, కర్నాటక, అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో ఎన్టీఎఫ్ విద్యాసంస్థలతో మాట్లాడింది. గత ఏడాది మార్చిలో ఎన్టీఎఫ్‌ను సుప్రీం నియమించింది. ఆ ప్యానల్‌కు జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ అధిపతిగా ఉన్నారు. ఆయనతో పాటు కొంత మంది నిపుణులు ఆ బృందంలో ఉన్నారు. ప్రఖ్యాత సైక్రియాట్రిస్ట్ అలోక్ సారిన్, మేరీ ఈ జాన్, అర్మాన్ అలీ, రాజేంద్ర కచ్రూ, సీమా మెహరోత్రా, నిమ్‌హన్స్ ఆ బృందంలో ఉన్నారు.

నేడు సిరిసిల్లలో సీఎం భారీ బహిరంగ సభ

మొదటి తరువాయి

విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. వేములవాడలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. పెద్దూరులో సుమారు 18 ఎకరాల్లో నిర్మించనున్న ఈ విద్యా సముదాయంలో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు వసతి, తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్, క్రీడా సదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, ల్యాబ్‌లు, డైనింగ్ హాళ్లు, క్రీడా సదుపాయాలు, ఐటీ మౌలిక వసతులు కల్పించనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు కూడా సీఎం రేవంత్ పర్యటనలో కీలకంగా ఉండనున్నాయి. ఆలయ విస్తరణ, మండపాలు, గోపురాలు, ప్రాకారాలు, సైట్ డెవలప్‌మెంట్, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్ పనులు, షాపింగ్ కాంప్లెక్స్, రోడ్ల నిర్మాణం వంటి పనులకు సంబంధించిన 26 పనులకు రూ.99.40 కోట్ల అదనపు నిధులను ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. దీంతో ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మంజూరైన మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరాయి. జిల్లాలో పరిపాలనా మౌలిక వసతుల విస్తరణలో భాగంగా కొత్త ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడలో ఆర్డీవో కార్యాలయాలు, పలు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణాలు ఇందులో ఉన్నాయి. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, అనుబంధ యూనిట్ల నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టనున్నారు. ఇక.. సిరిసిల్ల అంటేనే చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమ. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో నేతన్నల అంశానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. చేనేత, పవర్‌లూమ్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే ఉద్దేశంతో 'నేతన్న బజార్' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ముఖ్యంగా సిరిసిల్లలో పవర్‌లూమ్‌లపై ఉత్పత్తి అయ్యే పెట్టీకోట్, పాలియెస్టర్ వస్త్రాలకు మార్కెట్ కల్పించడమే దీని ఉద్దేశంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ ప్రాజెక్టుకు తుది మంజూరు, వ్యయం ఇంకా ఖరారు కాలేదని అందుబాటులో ఉన్న వివరాలు సూచిస్తున్నాయి. ఇదే సమయంలో నేతన్నలకు బకాయిలు, వస్త్ర ఆర్డర్లు, బతుకమ్మ చీరల పథకం వంటి అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నేతన్నలకు గత ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్ల బకాయిలు మిగిలాయని ఆరోపించారు.

సిరీస్‌పై గిల్ సేన నజర్

నేడు వెస్టిండీస్‌తో రెండో వన్డే

సిరీస్ వైవసం చేసుకోవడమే లక్ష్యం

మధ్యాహ్నం 2 గంటల నుంచి మ్యాచ్

తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం

కోహ్లీ, గిల్ శతకాలతో చెలరేగిన భారత్

296 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించిన జట్టు

కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లతో అదుర్స్

సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశం

బ్యాటింగ్ విభాగంలో మార్పులు లేనట్టే

రెండో మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించాలని గిల్ సేన

వెస్టిండీస్‌కు సిరీస్ సమం చేసేందుకు కీలక పోరు



గువాహటి

వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన భారత జట్టు ఇప్పుడు మరో పోరుకు సిద్ధమైంది. నేడు గువాహటి వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య రెండో వన్డే జరగనుంది. ఇప్పటికే తొలి మ్యాచ్‌లో సూపర్ విక్టరీ సాధించిన శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ని టీమిండియా.. రెండో వన్డేలోనూ గెలిచి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉంది.
తిరువనంతపురంలో జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ (139 నాటౌట్), కెప్టెన్ గిల్ (110) అద్భుత శతకాలతో రాణించడంతో భారత్.. 296 పరుగుల లక్ష్యాన్ని 41.4 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. అంతకుముందు బౌలింగ్‌లో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా 4 వికెట్లతో సత్తా చాటాడు. ఇక రెండో వన్డేలోనూ అదే జోరు కొనసాగించాలని భారత ప్లేయర్లు భావిస్తున్నారు.
అయితే, ఈ మ్యాచ్‌లో టీమిండియా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపని డెబ్యూ బౌలర్ నమన్ ధీర్‌ను పక్కన పెట్టి అతడి స్థానంలో హైదరాబాదీ స్టార్ మహమ్మద్ సిరాజ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని భారత మేనేజ్‌మెంట్ భావిస్తోందని సమాచారం. బ్యాటింగ్ విభాగంలో ఎలాంటి మార్పులు లేకుండా తొలి వన్డే జట్టుతోనే బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.

తుమ్మిడిహట్టి అనుమతులకు చొరవ చూపండి

మహారాష్ట్రతో త్వరగా ఒప్పందం కుదిరేలా చూడాలి

ఎఫ్ఆర్ఎల్ 152 మీటర్ల వద్ద బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదన

గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీటి తరలింపునకు అవకాశం

పీఆర్ఎల్ఐఎస్, డిండి, సీతారామ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు కోరిన సీఎం

సమ్మక్కసాగర్ ప్రాజెక్టు పెండింగ్ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి

కృష్ణా జలాల పర్యవేక్షణకు టెలిమెట్రీ ఏర్పాట్లు వేగవంతం చేయాలి

తొలి దశ టెలిమెట్రీ కోసం రూ.4.15 కోట్లు ఇప్పటికే జమ చేసిన తెలంగాణ ప్రభుత్వం



ఢిల్లీ:

తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించినట్లు తెలిపారు. మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులు, అనుమతుల అంశాలపై చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ 152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చొరవ తీసుకోవాలని సీఎం కోరారు. ఈ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని వివరించారు. దీంతో నీటి తరలింపునకు అవసరమైన విద్యుత్ వినియోగం, వ్యయం తగ్గుతాయని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్‌కు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. అనుమతుల జాప్యం వల్ల ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పర్యావరణ అనుమతులకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాజెక్టులకు వీలైనంత త్వరగా పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను ఇప్పటికే సీడబ్ల్యూసీకి సమర్పించినట్లు తెలిపారు. నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు చర్చలు జరుపుతున్నట్లు వివరించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మొదటి దశ టెలీమెట్రీ ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిందని గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను కూడా త్వరగా ఏర్పాటు చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పేదల కన్నీటికి విలువ కట్టలేం..

మొదటి తరువాయి

భూములను గుర్తించి, వాటిని హౌసింగ్ శాఖకు బదలాయించి పేదల కోసం గ్రౌండ్ ప్లస్ టెన్ అంతస్తుల అపార్ట్‌మెంట్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాంపల్లి శాసనసభ నియోజకవర్గంలోని రెడ్ హిల్స్ లో మంగళవారం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి సహచర మంత్రి అజారుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహానగరంలో ఒక్కో ఎకరం భూమి విలువ రూ.200 కోట్లు, రూ.250 కోట్లు ఉన్నా.. ఆ భూమి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కంటే పేద కుటుంబానికి ఒక సొంత ఇల్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈరోజు పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, మిగిలిన వారికి రెండో, మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లు అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని మొత్తం 20 నియోజకవర్గాల్లో భూములను గుర్తించామని, సుమారు 16--17 ప్రాంతాల్లో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

ఫార్మా భూములు రైతులకే ఇవ్వాలి

మొదటి తరువాయి

అయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. అదే భూములను ఫ్యూచర్ సిటీ పేరుతో ఎకరాకు రూ.4 కోట్ల చొప్పున విక్రయించేందుకు సిద్ధమవుతోందని క

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఘన సన్మానం





దేవరకొండ సెప్టెంబర్ 29(మహాప్రభ)
మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బెలిదే మాధవి రవీందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా దేవరకొండ పట్టణంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అంగన్వాడీ 7" వ కేంద్రం హరిజనవాడ టీచర్ వి. పద్మ ను వెల్పర్ ఎ. ఎల్లమ్మను ఘనంగా సన్మానించారు. కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తూ, విద్య, పోషణ, ఆరోగ్యం విషయంలో అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని అన్నారు. సమాజంలో ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, విద్యావంతంగా ఎదగడానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు."దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో మాత్రమే కాదు... అంగన్వాడీ కేంద్రాల్లోనే మొదలవుతుంది. చిన్నారుల జీవితాలకు తొలి అక్షరాలు నేర్పుతూ, వారి ఆరోగ్యం మరియు అభివృద్ధికి కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్ల సేవలను గౌరవించడం మనందరి బాధ్యత" అని కేతావత్ లాలు నాయక్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సమాజంలోని వివిధ వర్గాల సేవలను గుర్తించి, వారిని గౌరవించే కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.
"ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు."ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు బెజవాడ శేఖర్, బిజెపి పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, బీజేపీ మహిళా మోర్చా నాయకులు గీతారాణి, మునగపాటి చంద్రకళ, లక్ష్మి, సముద్రాల సహదేవ్, రెడ్డి శంకర్, నేతల వెంకటేశ్వర్లు, చందీశ్వర్, కాసుల శంకర్, చిలకరాజు బిక్కు, బెలిదే రవిందర్ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై కమిషనర్‌కు వినతి

-అధికారుల పెంపు, వాహన సౌకర్యం..
-మధ్యవర్తులపై విచారణకు డిమాండ్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 29, (మహాప్రభ):
కామారెడ్డి జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు కార్మిక సంక్షేమ బోర్డు కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కార్మికుల సంఖ్యకు అనుగుణంగా కార్మిక అధికారుల సంఖ్యను పెంచాలని, కార్మికులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే క్షేత్రస్థాయిలో కార్మికుల సమస్యలను తెలుసుకోవడం, అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం, సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షించేందుకు కార్మిక శాఖకు ప్రత్యేక వాహన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
మధ్యవర్తులపై విచారణకు డిమాండ్
బాన్సువాడ ఏఎల్ఓ కార్యాలయ పరిధిలో కార్మికులను మోసం చేస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్యవర్తులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. కార్మికులను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా ఇన్‌చార్జి మహామేస్త్రి మర్ల సాయిబాబు, జిల్లా కన్వీనర్ పత్తి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ధర్పల్లి చంద్రం, ఉపాధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, వేణు, కోశాధికారి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘనత



గాంధారి: సెప్టెంబర్ 29 (మహాప్రభ)
మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘనత సాధించారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి హైస్కూల్లో నిర్వహించిన బాలికల అండర్-14 రగ్బీ సెలెక్షన్స్ లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు కె. రేఖ, సాత్విక, ముస్కాన్ ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. నిర్మల్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు రంగారావు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాలరాజు, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

దేవరకద్ర దశాదిశ మారుతున్న వేళ..
వేయి రోజుల్లో వేయి కోట్ల ప్రగతి





-పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్లు'
-నియోజకవర్గంలో పారిశ్రామిక విప్లవానికి నాంది 'బ్రహ్మోస్ మిషన్'
-విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ.. కార్పొరేట్ స్థాయి వసతులు
-రహదారులు, వంతెనల నిర్మాణంతో మెరుగైన రవాణా వ్యవస్థ
ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దార్శనికతతో పూర్తిస్థాయి అభివృద్ధి

దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 29 మహాప్రభ
ఒకప్పుడు ఆ నియోజకవర్గం అంటే పల్లెటూరి వాతావరణం, మౌలిక సదుపాయాల లేమికి కేరాఫ్ అడ్రస్. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఆ ప్రాంతం.. నేడు ప్రగతికి కొత్త చిరునామాగా మారుతోంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో అభివృద్ధిని చూపిస్తూ దేవరకద్ర నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోంది. ఇదంతా ఒక ప్రజాప్రతినిధి దార్శనికత, పట్టుదల ఫలితం. ఆయనే దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి. యువతకు ఉపాధి, పేదలకు గూడు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, సామాన్యుడికి మెరుగైన వైద్యం.. ఇలా ప్రతి రంగంలోనూ ఆయన వేస్తున్న అడుగులు నియోజకవర్గ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి.
వేయి రోజులు - వేయి కోట్లు: రికార్డు స్థాయి నిధులు
అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ. కానీ, ఆ ప్రక్రియకు వేగం తోడైతే ఫలితాలు ఎలా ఉంటాయో దేవరకద్ర నిరూపిస్తోంది. రాబోయే 'వేయి రోజుల్లో ఏకంగా వెయ్యి కోట్ల రూపాయల' అభివృద్ధి పనులే లక్ష్యంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఒక బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. ఒక నియోజకవర్గంలో ఇంత తక్కువ కాలంలో, ఈ స్థాయిలో నిధులు వెచ్చించడం బహుశా చరిత్రలో ఇదే తొలిసారి. పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ప్రతి వీధిలోనూ ప్రగతి పనులు శరవేగంగా సాగుతున్నాయి.



పేదోడి కలకు ప్రతిరూపం.. ఇందిరమ్మ ఇళ్లు
సొంతిల్లు అనేది సగటు జీవి అతిపెద్ద కల. ఆ కలను సాకారం చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం 'ఇందిరమ్మ ఇళ్లు' దక్కేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. రాజకీయాలకతీతంగా, నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేస్తున్నారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు చూస్తున్నప్పుడే అసలైన ప్రజాసేవకు సార్థకత అని ఆయన విశ్వసిస్తున్నారు.
ప్రగతికి ఊతం.. 'బ్రహ్మోస్ మిషన్' - కంపెనీల రాక
దేవరకద్ర కేవలం వ్యవసాయానికే పరిమితం కాకుండా, పారిశ్రామికంగానూ ఎదగాలన్నది ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సంకల్పం. ఇందులో భాగంగానే 'బ్రహ్మోస్ మిషన్' తరహాలో అత్యంత వేగంగా, లక్ష్యశుద్ధితో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలను తీసుకురావడానికి ఆయన చేస్తున్న కృషి ఫలిస్తోంది. మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పరిశ్రమలను ఆహ్వానిస్తుండటంతో, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. వలసలు పోయిన చేతులు తిరిగి సొంతగడ్డపైనే ఉపాధి పొందేలా ఈ 'బ్రహ్మోస్ మిషన్' స్ఫూర్తితో ప్రగతి చక్రం పరుగులు పెడుతోంది.
విద్య, వైద్యం.. ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి
సమాజం బాగుపడాలంటే విద్య, వైద్యం అత్యంత కీలకం. నాడు సరైన వసతులు లేక వెలవెలబోయిన ప్రభుత్వ ఆసుపత్రులు.. నేడు ఆధునిక పరికరాలు, నిరంతర వైద్య సేవలతో కార్పొరేట్ స్థాయికి చేరువయ్యాయి. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారు. డిజిటల్ తరగతి గదులు, స్వచ్ఛమైన తాగునీరు, ఆధునిక మౌలిక సదుపాయాలతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నారు.
రహదారులు, వంతెనలు.. ప్రగతికి నాడులు
రవాణా వ్యవస్థ మెరుగుపడితేనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నది జగమెరిగిన సత్యం. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో రోడ్డు కనెక్టివిటీ సమస్యలకు ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపారు. మారుమూల గ్రామాలను సైతం ప్రధాన రహదారులతో కలుపుతూ డబుల్ రోడ్లు, సింగిల్ రోడ్ల నిర్మాణం చేపట్టారు. వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, వాగులు, వంకలపై అత్యంత నాణ్యమైన వంతెనలు (బ్రిడ్జిలు) నిర్మిస్తున్నారు.
ముగింపు:
అభివృద్ధి అంటే కాగితాల మీద లెక్కలు కాదు.. ప్రజల జీవన ప్రమాణాల్లో కనిపించే మార్పు. నేడు దేవరకద్రలో సరిగ్గా అదే జరుగుతోంది. వేయి రోజుల లక్ష్యం.. వెయ్యి కోట్ల నిధులు.. పరిశ్రమల రాక.. పచ్చని పల్లెలు.. మౌలిక వసతుల కల్పన.. వెరసి దేవరకద్ర నియోజకవర్గం 'సంపూర్ణ అభివృద్ధి' సాధిస్తోంది. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చిత్తశుద్ధి, నిరంతర శ్రమ ఇలాగే కొనసాగితే.. రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా దేవరకద్ర కీర్తి గడించడం ఖాయం. ఆచరణాత్మకమైన నాయకత్వానికి, అంకితభావానికి ఈ నియోజకవర్గమే ఒక సజీవ సాక్ష్యం!

రామాయంపేటలో సిద్ధిపేట్ రోడ్డుపై నిలిపిన వాహనాలను పట్టించుకోని అధికారులు



రామాయంపేట సెప్టెంబర్ 29 మహాప్రభ
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రామాయంపేట పట్టణంలోని సిద్ధిపేట రోడ్డులో రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందిస్కూల్ పిల్లలకు, జాబ్ లకి వెళ్లే వారికిటైం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్కూళ్లకు వెళ్లే పిల్లలు సమయానికి చేరుకోలేక ఇబ్బంది పడుతున్నారు ఈ రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతుండటంతో అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, రోడ్డు పనులను త్వరగా చేపట్టాలని స్థానికులు, కోరుతున్నారు. అలాగే దుర్గ నవరాత్రులసందర్భంగా సిద్ధిపేట రోడ్డు పై ఉన్న గుంతలను పూర్చి రహదారిని గుంతలు లేకుండా సురక్షితంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే సిద్ధిపేట రోడ్డు పక్కన ఉన్న కాంప్లెక్స్ ముందర వాహనదారులు నడి రోడ్డుపై వాహనాలు నిలపడంతో యాక్సిడెంట్లు అవుతున్నాయి. వెంటనే రోడ్డుపై పెట్టిన వారిని ట్రాఫిక్ పోలీసులు చూసి చూడనట్లుగా వెళ్తున్నారని రోడ్లపై పెట్టిన వారిపై పోలీసులు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డిండి ప్రాజెక్టు రద్దు వ్యాఖ్యలను ఖండించిన ముదిగొండ ఎల్లేష్



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 29 (మహాప్రభ)
డిండి.మండలంలోచరిత్రత్మకమైన డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని ఎంపీ డీకే అరుణ,ఎమ్మెల్సీ కోదండరాం ప్రొఫెసర్ హరగోపాల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగాఖండిస్తున్నాను అని డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందినవీ ఆ దక్షిణతెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు, పోరాటాల జిల్లా తెలంగాణ గుండెకాయ నల్లగొండ జిల్లా ప్రజలమనోభావాలుదెబ్బతీసే విధంగా వారి వాక్యాలు ఉన్నాయని అన్నారు, దక్షిణ తెలంగాణలో నాగార్జునసాగర్. నిర్మించక ముందే దుం దు బి నదిపై డిండి ఆనకట్టను. ఆనాటి నిజాం ప్రభుత్వం నిర్మించారు ప్రస్తుతం డిండి ప్రాజెక్ట్ సాగునీటి ద్వారానే ఇక్కడి ప్రజలు సస్యశ్యామలంగా ఉన్నారని అన్నారు, నలగొండ, పాలమూరు రైతుల మధ్య చిచ్చుపెట్టే అంశాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు, ఫ్లోరైడ్ తో బాధపడుతున్న నల్గొండ ప్రజల సమస్యలు తీర్చడానికి డిండి ప్రాజెక్ట్ నుండి తాగునీరు సాగునీరు అందించాలని అన్నారు, డిండి ప్రాజెక్టు పూర్తి అయితే నల్గొండ పాలమూరు రంగారెడ్డి జిల్లాల ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తారు అని అన్నారు,

క్లస్టర్--3లో మెదక్ షీ టీమ్‌కు ప్రథమ స్థానం

-మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్ నివారణలో విశేష ప్రతిభ.
-అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్.



మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్ నివారణ, అవగాహన కార్యక్రమాల్లో మెదక్ జిల్లా షీ టీమ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి క్లస్టర్--3లో ప్రథమ స్థానంలో నిలిచింది. గత ఎనిమిది నెలలుగా షీ టీమ్ చేపట్టిన నిరంతర పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు, సమర్థవంతమైన చర్యలకు ఈ గుర్తింపు నిదర్శనమని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ తెలిపారు.మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యాసంస్థలు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈవ్‌టీజింగ్, మహిళల వేధింపులను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన షీ టీమ్ సిబ్బందిని అదనపు ఎస్పీ అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేసి మహిళలకు మరింత భద్రత కల్పించాలని సూచించారు.

అక్టోబర్ 2న జర్నలిస్టుల దేశవ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలి.

-అన్ని మండలాల్లో ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్, గాంధీవిగ్రహాలకువినతిపత్రాలు సమర్పించాలి.

-జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 29 (మహాప్రభ)
టీ యు డబ్ల్యూ జే--ఐ జే యూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు.దేవరకొండ.జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా నిర్వహించనున్నజర్నలిస్టుల ధర్నా,నిరసనకార్యక్రమాలను.విజయవంతంచేయాలని టీ యు డబ్ల్యూ జే--ఐ జే యూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు పిలుపునిచ్చారు.
మంగళవారం ఆయన మాట్లాడుతూ.జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాసమస్యలనువెలుగులోకి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, రక్షణకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా చేపడుతున్న ఈ నిరసన



కార్యక్రమంలో దేవరకొండ డివిజన్‌లోని ప్రతిజర్నలిస్టు భాగస్వాములు కావాలని కోరారు.డివిజనపరిధిలోని అన్ని మండలాల్లో మండలాల వారీగా ర్యాలీలు నిర్వహించి, అనంతరం అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిర్వహించే ఈకార్యక్రమాన్ని ఐక్యంగా,శాంతియుతంగా నిర్వహించాలని ఆయనకోరారు.ప్రతిమండలంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు,ప్రింట్,ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న జరిగే నిరసన కార్యక్రమం ద్వారా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరాన్ని తెలియజేయాలని గాదె గిరిధర్ రావు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్క జర్నలిస్టు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో అధ్యక్షులు గాదె గిరిధర్ రావు, ఉపాధ్యక్షులు ఖాజా మోహినొద్దీన్, చిర్ర వెంకట్ రెడ్డి, కార్యదర్శి మడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బూడిద శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శులు గణపురం శంకర్, షేక్ ఇలియాసబాబా,సహదేవుడు, కార్యవర్గ సభ్యులు అచ్యుత్ కుమార్, సయ్యద్ పాషా, శంకర్ గౌడ్, ప్రవీణ్ శర్మ, చణగాని శ్రీనివాస్, అంకురి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

రామాయంపేట డివిజన్‌ను ఎందుకు కొనసాగించడం లేదు?

-కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎందుకు కొనసాగించడం లేదు?

-దసరా తర్వాత మలి విడత ఉద్యమం.

-మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.

రామాయంపేట సెప్టెంబర్ 29 మహా ప్రభ
రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కొనసాగించడం లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం రామాయంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామాయంపేట ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్‌ను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామాయంపేట ప్రజల కోరిక మేరకు అప్పటి మంత్రి హరీష్ రావు దృష్టికి డివిజన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లామని తెలిపారు. హరీశ్‌రావు ఈ విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. 2023 ఆగస్టులో మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో రామాయంపేట రెవెన్యూ డివిజన్‌తో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటును కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. కేసీఆర్ డివిజన్



ఏర్పాటును ప్రకటించిన వెంటనే అప్పటి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుతో కలిసి రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఇన్‌చార్జి ఆర్డీఓను నియమించి ఆర్డీఓ కార్యాలయాన్ని కూడా ప్రారంభించామని చెప్పారు. అయితే మూడు నెలలకే ఇన్‌చార్జి ఆర్డీఓను తొలగించడంతో డివిజన్ కార్యకలాపాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. రామాయంపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పరిపాలనా సేవలు అందుబాటులో ఉండేందుకు రెవెన్యూ డివిజన్ కొనసాగింపు అవసరమని అన్నారు. రెవెన్యూ, పరిపాలనా పనుల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించి ఆర్డీఓ కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రామాయంపేట రెవెన్యూ డివిజన్ కొనసాగింపుపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో ఏర్పాటు చేసిన డివిజన్‌ను కొనసాగించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకుని పరిపాలనా సౌలభ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రామాయంపేట రెవెన్యూ డివిజన్ కొనసాగింపుపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి డివిజన్‌ను కొనసాగించేందుకు చర్యలు చేపట్టకపోతే దసరా తర్వాత మలి విడత ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, నాయకులు సుప్రభాత రావు ,పోచమ్మ ఐలయ్య , బసనపల్లి రాజు యాదవు , పుట్టి సిద్ధ రాములు , బసనపల్లి శ్రీనివాసు , ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్, అస్నుద్దీన్, దోమకొండ శ్రీను, కణపురం కృష్ణగౌడ్, రొయ్యల నవీన్, మధ్యల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చీమల కుంట తండాలో పోషణ మాసం ఘనంగా జరిగింది

-సూపర్వైజర్. డి. చిట్టెమ్మ (ఐ సి డి ఎస్)



దేవరకొండ సెప్టెంబర్ 29(మహాప్రభ)
మంగళవారం దేవరకొండ మండలశీ చీమలకుంటతండ,అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాత్లావత్ టిక్కు రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని అంగన్వాడి కేంద్రంలో అందించే ఆరోగ్య లక్ష్మీ భోజనం తీసుకోవాలని గ్రామాలలో లభించే ఆకుకూరలు కూరగాయలు కరేపాకు, మునగాకు, తీసుకోవడం వల్ల ఆరోగ్యశీగా ఉంటారని తెలియపరిచారు, సూపర్వైజర్ డి చిట్టెమ్మ మాట్లాడుతూ శిశు పోషణ తల్లిపాల ప్రాముఖ్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుధ్యం, మొదలగు అంశాల గురించి తెలియపరచడమైనది, అంగన్వాడీ టీచర్స్ గృహ సందర్శన ద్వారా తల్లులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతున్నది అని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొర్ర భాస్కర్, గ్రామ పెద్దలు, తల్లులు,అంగన్వాడీ టీచర్స్ కొర్ర కైక, కొర్ర విజయ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు,

బొమ్మెర లాలయ్య మృతి బాధాకరం

-దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 29 (మహాప్రభ)
నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన బొమ్మెర లాలయ్య మృతిబాధాకరమనిదేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం.పెద్దమునిగల్ గ్రామంలోబొమ్మెర లాలయ్య మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాలవేసినివాళులర్పించారు.అనంతరంలాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.లాలయ్య మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. లాలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబసభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని.ప్రార్థించారుఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శికేతావత్.రవీందర్,మాజీ వైస్ఎంపీపీఅరేకంటి రాములు,సర్పంచ్ దూడ బావోజీ, వడత్య బాలు, కుంటిగోర్ల నాగరాజు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ,నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులుగా పొట్ట ప్రభు ఏకగ్రీవంగా ఎన్నిక.



దేవరకొండ డివిజన్ 29 (మహాప్రభ)
దేవరకొండ పట్టణ టిటిడి కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తలసమావేశంనిర్ణయించారుఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులుమేడి పాపన్న మరియు కేదాసు మోహన్ మాదిగ ఆదేశాల మేరకుదేవరకొండనియోజకవర్గ ఉపాధ్యక్షులుగా పొట్ట ప్రభుఏకగ్రీవంగాఎన్నుకున్నారు.రాష్ట్రనాయకులుఆదేశాల.మేరకునియామకపత్రాలుఅందజేశారు.ఈకార్యక్రమంలో భాగంగా పోట్ట ప్రభు మాట్లాడుతూ మాదిగలను ఎలాంటిఅనుచితవ్యాఖ్యలు చేసిన సహించబోమని మాది లకు ప్రతివిషయంలో అండగా నిలుస్తాననిఆయన తెలిపారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామంజి సైదులు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కంబాలపల్లి వెంకటయ్య మరియు ఆరెకంటి ఏసయ్య జిల్లా అధ్యక్షులు పోతెం సహదేవులు, నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగిరి పట్టణ నాయకులు కొండపల్లి రమేష్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు అంకుర నాగరాజు మండల అధ్యక్షులు గిరి,తదితరులుపాల్గొన్నారు

క్రైస్తవ సమాజ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

-ఎమ్మెల్యే రోహిత్ రావు.

-మెదక్ చర్చి అభివృద్ధికి రూ.30 కోట్లు.. భవిష్యత్తులో అభివృద్ధి ఎఱ మరిన్ని చర్యలు.



మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
క్రైస్తవ సమాజ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మెదక్ చర్చి 80 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవ సమాజానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని అన్నారు.మెదక్ చర్చి అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటితో చేపట్టిన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న క్రిస్మస్ నాటికి కొన్ని పనులు పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా క్రైస్తవ సమాజానికి ప్రయోజనాలు అందుతున్నాయని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ చర్చిని సందర్శించి అభివృద్ధి అంశాలను పరిశీలించడం ప్రాధాన్యత కలిగిన పరిణామమని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో మెదక్ చర్చి అభివృద్ధితో పాటు క్రైస్తవ సమాజానికి సంబంధించిన అవసరాలపై కూడా దృష్టి సారిస్తామని డాక్టర్ రోహిత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు..

సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం..

-పాతూరులో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పర్యటన.



మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
ప్రజా ప్రతినిధులను సన్మానిస్తూ.. ఆపదలో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మెదక్ మండలం పాతూరు గ్రామంలో పర్యటించారు. గ్రామ సర్పంచ్ విట్టల్‌గారి నాగలక్ష్మి, ఉప సర్పంచ్ కట్లే యేసు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కాసేపు ముచ్చటించి టీ సేవించారు. గ్రామ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామానికి చెందిన ఉప్పు కిష్టయ్య ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని సర్పంచ్‌తో కలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఇటీవల మృతి చెందిన మైలి భాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసి, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పు శ్రీశైలం, పిట్ల నరేష్, గౌండ్ల కృష్ణగౌడ్, నాయకులు సుదర్శనం, తోట బిక్షపతి, గడ్డి సిద్ధిరాములు, కృష్ణమూర్తి, విఠల్, గొల్ల సాయి, ఆంజనేయులు, నవీన్, రాజు, నందు, స్వామి, నవీన్, సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్..అందజేత



పాపన్నపేట,
సెప్టెంబర్ 29(మహా ప్రభ)
పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.
మంగళవారం మెదక్ కార్యాలయంలో పాపన్నపేటకు చెందిన నిజాముద్దీన్ కు రూ. 75 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,ముద్దాపురం సర్పంచ్ నాగరాజు,పాపన్నపేట ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ తదితరులు ఉన్నారు.

పాపన్నపేటకు చెందిన నిజామొద్దీన్‌కు ఆర్థిక సాయం

-పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్



మెదక్ జిల్లా 29సెప్టెంబర్(మహాప్రభ).
మండలకేంద్రమైన పాపన్నపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నిజామొద్దీన్‌కు కాలికి శస్త్రచికిత్స చేయించుకునేందుకు రూ.75 వేల ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది.ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు ఇబ్బందితో బాధ పడుతున్న నిజామొద్దీన్‌కు ప్రభుత్వం నుంచి ఎల్వోసీ మంజూరు కావడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.కాలికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో చికిత్స కోసం ఎల్వోసీకి దరఖాస్తు చేసుకోగా రూ.75 వేల విలువైన ఎల్వోసీ మంజూరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి, సహకరించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సుఫీ,మైనార్టీ మండల అధ్యక్షులు ఖలీం, ప్రజాప్రతినిధులు, అధికారులకు నిజామొద్దీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

28 వార్డ్ బిజెపి కౌన్సిలర్ ఇప్ప అఖిల భరత్ ఆధ్వర్యంలో అంగన్ మీలన్ కార్యక్రమం.



మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
పిల్లలకు బాలింతలకి పౌష్టికాహారం ఇస్తున్నది కేవలం నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని 28వ వార్డ్ కౌన్సిలర్ ఇప్ప అఖిల భరత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని ఉపయోగించుకోవాలని కడుపులో ఉన్న బిడ్డ నుంచి పుట్టిన పిల్లల వారికి వ్యాక్సినేషన్ ఇస్తున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని అంగన్వాడీలో సేవలు అందిస్తున్న టీచర్స్ అంగన్వాడి హెల్పర్స్ కి శాల్వాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లికా మెదక్ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మెదక్ రూరల్ మండలాధ్యక్షురాలు బెండవీన, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కన్వీనర్ సౌజన్య, జిల్లా నాయకుడు యం ఎల్ ఎన్ రెడ్డి,సన్నీ తదితరులు పాల్గొన్నారు

నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి

-ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, గాంధారి సిహెచ్సీని ఆకస్మికంగా పరిశీలించిన ఎస్ హెచ్ ఆర్ సి ప్రత్యేక నివేదిక అధికారి





గాంధారి, సెప్టెంబర్ 29 (మహాప్రభ)
విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉమ్మడి రాష్ట్రాల జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక నివేదిక అధికారి (స్పెషల్ ర్యాపోర్టర్) దేవేంద్ర కుమార్ నిమ్ అన్నారు. ఈ సందర్భంగా గాంధారి మండల కేంద్రంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ప్రతి గదుల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.మొదట ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికతో పాటు పాఠశాలకు చెందిన వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న కంప్యూటర్ ల్యాబ్, ప్రయోగశాల గదులను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూనియర్ల పరికరాలను చూసి విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంప్యూటర్ ల్యాబ్ లో ఇన్స్ట్రాలర్లను ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం సరుకుల గదిని పరిశీలించి పురుగులు, చెడిపోయిన బియ్యం పంచాలను చూసి ఎందుకు ఇచ్చేది ఉదాహరణ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెచ్చుబడిన ల్యాబ్ స్టోర్ రూమును చూసి అవి బాగు చేయించాలని ప్రిన్సిపాల్ రవీంద్రకుమార్ కు సూచించి తదనంతరం తన చరవాణిలో చిత్రీకరణతో పాటు చిత్రాలు తీశారు.అనంతరం గాంధారి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి స్థాయి వైద్యుల వివరాలు తెలుసుకొని ప్రతి ఒక్క వైద్యుడు సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి ఇంఛార్జి వర్ధనికి సునీత్ కుమార్ కు సూచించారు. ఫార్మసీ గదులతో పాటు రోగుల వార్డులను పరిశీలించారు. సరైన మందుగోలీలు దుబాటులో ఉన్నాయా అని తదితర వివరాలపై ఆరా తీశారు.వీరివెంట మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్, డీఎంహెచ్ఓ వెంకట్, డీసీహెచ్ఎస్ శ్రీనివాస్, తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంఈఓ శ్రీహరి, మెడికల్ ఆఫీసర్ సాయికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఉన్నారు.

పాపన్నపేటలో చేనేత సహకార సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం

-చైర్మన్ కొడపాక విట్టల్.

మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం సంఘం చైర్మన్ కొడపాక విట్టల్ అధ్యక్షతన మంగళవారం పాపన్నపేట చేనేత సహకార సంఘం భవనంలో నిర్వహించారు. సమావేశంలో కొత్తగా చేనేత సభ్యత్వాలు నమోదు చేయాలని, చేనేత వృత్తి వారికి గుర్తింపు కార్డులు, కొత్త సభ్యులకు చేనేత హస్త కళకు సంబంధించి తగిన వృత్తి శిక్షణ కేంద్రాలు కల్పించి శిక్షణ కల్పించాలన్నారు. 50సం.లు నిండిన చేనేత సభ్యుల వివరాలు సేకరించి అందరికీ చేనేత పింఛన్లను మంజూరు చేయాలని కోరారు. చేనేత సంఘం భవనం వర్షానికి పూర్తిగా పాడై పోయినందున మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు.చేనేత భవనంకు నీటి సమస్య ఉన్నందున ప్రాంగణంలో నూతన బోర్



వేయించాలని నీటి కొరత ను తీర్చాలని సంఘం సభ్యులు వెల్లడించారు. భవనం పాతభవనం వర్షానికి దెబ్బ తిన్నందున,భవనంను తొలగించి తిరిగి వాడుకలోకి తీసుకు రావాలన్నారు.చేనేత భవనంలో ప్రస్తుతం అద్దె కు కొనసాగుతున్న ఐజల్ వాటర్ ప్లాంట్ ను కిరాయి డబ్బులు,పోస్ట్ ఆఫీస్ అద్దె డబ్బులు,బట్టల దుకాణం అద్దె డబ్బులు చెల్లించటం లేదని సెప్టెంబర్ నెలాఖరు వరకు చెల్లించనిచొ ఖాళీ చేయించాలని డిమాండ్ చేసారు. చేనేత వృత్తిలో వెనకబడిన కుటుంబాల విద్యార్థిని,విద్యార్థులకు పై చదువులకు ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేయాలని కోరారు. చేనేత వృత్తిలో కొనసాగుతున్న పద్మశాలి కుటుంబంలో ఎవరైనా మరణించినచో వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.సమావేశం ప్రారంభంకు ముందు సంఘం డైరెక్టర్ లుగా పనిచేసి ఇటీవల మృతి చెందిన బీకొండ నారాయణ,బద్దపురం రాములు,పద్మశాలి సంఘం కులసంఘం నాయకులు మరెల్లి రాములు కుటుంబాలకు సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ లు పల్లె సంగమేశ్వర,పల్లె లక్ష్మణ్,దాసరి యాదయ్య,అచుకట్ల గురునాధం,జూకంటి సంగయ్య,సభ్యులు కల్లేటి సంగమేశ్వర, వళ్ళందేశీ శ్రీనివాస్,బద్దపురం సంగమేశ్వర, పడిగే కిష్టయ్య,పోలశ్రీనివాస్, కొడపాక రాజేశ్వర్,పల్లె రామచందర్,వళ్ళం దేశీ బుచికుమార్,బీకొండ జోగయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు గుర్తించి భర్తీ చేయాలి.

-2013 జాతీయ ఆహార భద్రత చట్ట సవరణను రద్దు చేయాలి.

-ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడవయ్య.

-ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిఆర్ఓ కి వినతి పత్రం అందజేశారు.
ధర్నాను ఉద్దేశించి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల వివరాలు సేకరించాలని నిర్ణయం చేసిందన్నారు.2016 వికలాంగుల హక్కుల చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని,కానీ 9 రకాల వైకల్యాలు కలిగిన వారీ వివరాలు సేకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ఎంత వరకు సమంజసమని అన్నారు.ఆటీజం, నిర్ధిష్ట అభ్యాసన వైకల్యాలు, మరుగుజ్జుతనం, కుష్ఠువ్యాధి నయమైన వ్యక్తులు, చెవిటి, బ్లైండ్, బహుళ వైకల్యాలు వంటి వారిని లెక్కించడం లేదని, 2016 ఆర్ పి డి చట్టాన్ని ఉల్లంగించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని అన్నారు..అన్ని రకాల రక్త సంబంధిత రుగ్మతలను ఒకే వర్గంగా లెక్కించాలని ప్రభుత్వం నిర్ణయం చేయడాన్ని ఖండించారు.వికలాంగుల వివరాలు సమగ్రంగా సేకరించకుంటే విద్యా, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ,



పునరావాసం, సామాజిక భద్రతతో పాటు వికలాంగులు పొందే అన్ని రకాల సౌకర్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన వికలాంగుల జనాభా తగ్గడానికి అవకాశం ఉందని అన్నారు.వికలాంగుల జనాభాను తగ్గించి చూపి వికలాంగుల సంక్షేమన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చెస్తుందని అన్నారు.అంగవైకల్యం ఉన్న ప్రతి వికలాంగుని వివరాలు జనాభా లెక్కల సేకరణలో సేకరించే విదంగా సెన్సెస్ పత్రంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ దేశంలో 16 శాతం వికలాంగుల జనాభా ఉందని లెక్కలు చెపుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం వికలాంగుల జనాభాను తగ్గించి చూపించాలని కుట్ర పూరితంగా ఆలోచన చేస్తుందని అన్నారు.2013 జాతీయ ఆహార భద్రత చట్టానికి సవరణలు చేయాలనే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పెన్షన్స్ పెంచకుండా లబ్ధిదారులను మోసం చేస్తుందని అన్నారు. పెన్షన్స్ పెంచకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు సంఘం జిల్లా కార్యదర్శి కె యశోద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, భర్తీ చేసేందుకు 2026 ఆగష్టు 18 నాడు జివో 19 విడుదల చేసిందని అన్నారు.గత 14 సంవత్సరాలనుండి జిల్లాల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడం లేదని అన్నారు. జిల్లాలోని అనేక ప్రభుత్వ శాఖల్లో వికలాంగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.జిల్లాల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో భర్తీ చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో 4 శాతం రిజర్వేషన్స్ వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ వై దుర్గ, జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప,టి యాదగిరి, కె కవిత,సంతోష్, చంద్రం, వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, కిష్టయ్య,కవిత,జిల్లా నాయకులు సామెందర్, ఎల్లం,సువర్ణ, రాధమ్మ,యాదగిరి సత్యమ్మ, స్వప్న, సలమన్, రాజయ్య, ఫోల్ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో అండగా.. బాధిత కుటుంబాలకు భరోసాగా.

-పాపన్నపేట మండలంలో పలు గ్రామాల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి పరామర్శలు.

మెదక్ జిల్లా -29సెప్టెంబర్ (మహాప్రభ).
ఆపదలో ఉన్న కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి ముందుంటున్నారు. పాపన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు.బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. ముందుగా గాంధారిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పాశం.అంజిరెడ్డి తండ్రి పాశం. నాగిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగిరెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన



ప్రగాఢ సానుభూతిని తెలిపారు.
అనంతరం జయపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాసరి కేశయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. యూసుఫ్‌పేట గ్రామంలో చామంతుల నారాయణ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.కుర్తివాడ గ్రామంలో ఏడుపాయల మాజీ డైరెక్టర్ మోహనరావు అత్తమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్త పుట్టి మల్లేశం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. కష్టకాలంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వీరి వెంటపాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, సర్పంచ్ సాయిరెడ్డి,మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు వడ్ల కుబేరుడు,మాజీ సర్పంచ్ లు లింగారెడ్డి,బద్రి.మల్లేశం, శ్రీనివాస్,శ్రీనాథ్ రావు,మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, నాయకులు కిష్టగౌడ్, ఆంథోనీ, అనిల్ రెడ్డి,శ్రీనివాస్ రావు, మల్లేశం,విశ్వాసం రెడ్డి, రఘుపతి,మన్నే వెంకటేశం, సిద్దిరామ్ రెడ్డి,సాయిలు,ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ కార్మికులను వేధిస్తున్న మెదక్ డిపో అధికారులు

రామాయంపేట, సెప్టెంబర్ 29 మహాప్రభ
గవర్నమెంట్ కు అనుకూలంగా పని చేయాలంటూ, ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లను నగదు తీసుకురావడం లేదంటూ మెదక్ డిపో అధికారులు బెదిరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో మానసిక ఒత్తిడికి గురైన మెదక్ ఆర్టీసీ డిపో డ్రైవర్ గోపాల్ కనబడకుండా వెళ్లడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. విషయం కార్మిక యూనియన్ దృష్టికి



వెళ్లడంతో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉమ్మడి జిల్లా ఆర్టీసీ యూనియన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు, ఏ గంగారాములు అధికారులను హెచ్చరించారు.

బిజినెస్

భారీగా తగ్గిన బంగారం ధరలు

-హైదరాబాద్ బులియన్ మార్కెట్లో పసిడి ధరలకు భారీ తగ్గుదల

-24 క్యారెట్ల బంగారంపై రూ.1,370 తగ్గింపు

-10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1,48,800కు చేరిక

-22 క్యారెట్ల పసిడిపై రూ.1,250 తగ్గింపు

-10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.1,36,400కు చేరిక

-కిలో వెండి ధర రూ.2.45 లక్షల వద్ద స్థిరం

-ధరల తగ్గుదలతో వినియోగదారులకు ఊరట

-తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతాల వారీగా స్వల్ప మార్పులు



హైదరాబాద్,

హైదరాబాద్ బులియన్ మార్కెట్లో మంగళవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. దీంతో పసిడి కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు కొంత ఊరట లభించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,370 తగ్గి రూ.1,48,800కు చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,250 తగ్గింది. దీంతో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.1,36,400 పలుకుతోంది.

వెండి ధరలో మార్పులేదు

కిలో వెండి ధర మాత్రం రూ.2,45,000 వద్ద కొనసాగుతోంది. బంగారం ధరలు తగ్గినప్పటికీ వెండి ధరలో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు.

తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతాలను బట్టి బంగారం, వెండి ధరల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..

- వరుసగా రెండో రోజూ పతనం..
- సెన్సెక్స్ 243 పాయింట్లు లాస్



భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 242 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 64 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. సెన్సెక్స్ ఉదయం 72,633.68 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఒక దశలో 700 పాయింట్ల కనిష్ట నష్టాన్ని తాకింది. చివరకు కొంచెం కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 242.65 పాయింట్ల నష్టంతో 72,529.07 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 64.05 పాయింట్లు నష్టపోయి, 22,716.20 వద్ద ముగిసింది.సెనెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో నడిచాయి. అదానీ పోర్ట్స్ ఏకంగా 4.39 శాతం లాభపడింది. మరోవైపు హిందుస్తాన్ యునీలీవర్, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్ అత్యధికంగా 2.72 శాతం నష్టపోయింది. 30 ఇండెక్స్‌లో 12 షేర్లు లాభపడగా, 18 కంపెనీల షేర్లు నష్టాల్లో సాగాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50లో 17 షేర్లు లాభపడగా, 32 నష్టాల్లో ముగిశాయి. ఒకటి లాభనష్టాలు లేకుండా ఉంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఫ్లాట్‌గా ముగిసింది. 0.10 శాతం లాభపడిన రూపాయి డాలర్‌తో 95.97 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్స్ ధర 4419 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు బ్రెంట్ క్రూడాయిల్ ధర భారీగా పెరిగింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 104 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇరాన్-అమెరికా యుద్ధం ఇంకా కొనసాగే పరిస్థితులు చమురు ధరలు పెరిగేందుకు కారణాలు.

పండుగల వేళ పప్పుల ధరలకు రెక్కలు..

-సామాన్యులకు చుక్కలు..!

పండుగల వేళ పప్పుల ధరలు సామాన్య ప్రజలకు షాకిస్తున్నాయి. నిత్యావసరాలైన పప్పుధాన్యాల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ముఖ్యంగా శనగ , కంది , పెసర లాంటి పప్పుల ధరలు గత కొన్ని వారాల్లోనే చుక్కలనంటాయి. 'ఇండియన్ పల్సెస్ అండ్ గ్రెయిన్స్ అసోసియేషన్ ' గణాంకాల ప్రకారం కొన్ని రకాల పప్పుల హోల్‌సేల్ ధరలు గడిచిన నెల రోజుల్లోనే 11 శాతానికిపైగా పెరిగాయి.దేశంలో అత్యధికంగా వినియోగించే శనగపప్పు ధర నెల రోజుల్లో 11 శాతం, వారం రోజుల్లో 5.5 శాతం పెరిగింది. పెసరపప్పు 10.6 శాతం, కందిపప్పు 6.5 శాతం, బఠాణీ 6 శాతం మేర పెరిగాయి. గడిచిన ఏడాదితో పోలిస్తే శనగపప్పు ధర 23 శాతం, బఠాణీ 47 శాతం, మినప పప్పు ధర 24 శాతం అధికంగా ఉన్నాయి.



సోమవారం నాటి రిటైల్ మార్కెట్ సగటు ధరలను పరిశీలిస్తే కిలో శనగపప్పు రూ.88.72, కందిపప్పు రూ.125.72, పెసరపప్పు రూ.112.14, మసూర్ పప్పు రూ.90.43 గా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడంతో ఇళ్లలో నిత్యావసర సరుకుల నిల్వలు పెంచుకోవడం ఈ ధరల పెరుగుదలకు తక్షణ కారణంగా కనిపిస్తున్నప్పటికీ దీని వెనుక బలమైన సరఫరా ఆందోళనలు కూడా ఉన్నాయని వ్యాపారులు, పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా పప్పుధాన్యాలను అధికంగా పండించే మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు, నేలలో తేమ తగ్గడం వంటి కారణాలతో ఖరీఫ్ పంట దిగుబడిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇది ప్రత్యేకంగా కందిపప్పు ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది.

స్పోర్ట్స్

టీ20ల్లో చరణి సంచలనం..

-టీ20ల్లో శ్రీ చరణి సంచలనం.. ఆల్‌టైమ్ రికార్డు

-817 రేటింగ్ పాయింట్లతో శ్రీ చరణి చరిత్ర

-మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సరికొత్త రికార్డు

-మేగన్ షట్ 806 పాయింట్ల రికార్డు బద్దలు

-800 పాయింట్ల మార్క్ దాటిన తొలి భారత బౌలర్‌గా చరణి

-అంతర్జాతీయ టీ20ల్లో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న స్పిన్నర్

-ఆసియా కప్‌లో 12 వికెట్లతో అదరగొట్టిన చరణి

-ఆసియా క్రీడల్లోనూ కీలక ప్రదర్శన.. 8 వికెట్లు

-అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఏడాదిలోనే అగ్రస్థానానికి



అంతర్జాతీయ టీ20ల్లో భారత స్పిన్నర్ శ్రీచరణి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే నంబర్ 1బౌలర్‌గా కొనసాగుతున్న ఈ మిస్టరీ స్పిన్నర్ అత్యధిక బౌలింగ్ రేటింగ్‌తో ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పింది. ఏడాది కాలంగా నిలకడగా రాణిస్తున్న చరణి 817 పాయింట్లతో ఆస్ట్రేలియా పేసర్‌ను దాటేసింది. ఇదివరకు టీ20 బౌలర్లలో అత్యధిక రేటింగ్ మేగన్ షట్ పేరిట ఉండేది. కానీ.. ఇటీవల మహిళల ఆసియా కప్, ఆసియా క్రీడల్లో అదరగొడుతున్న ఈ తెలుగమ్మాయికి అగ్రస్థానం దక్కింది.అంతర్జాతీయ టీ20ల్లో తిప్పేస్తున్న శ్రీ చరణి మరోసారి అత్యధిక రేటింగ్ పాయింట్లతో చరిత్ర సృష్టించింది. ఈ మధ్యే నంబర్ 1 టీ20 బౌలర్‌గా అవతరించిన ఈ తెలుగమ్మాయి కొన్ని రోజుల క్రితమే 800 పాయింట్ల క్లబ్‌లో చేరింది. తద్వారా ఈ మైలురాయిని అందుకున్న టీమిండియా తొలి బౌలర్‌గా చరణి మరో రికార్డు సొంతం చేసుకుంది. ఆసియా క్రీడల్లో రాణించిన తను.. ఏకంగా 817 పాయింట్లతో ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పింది. దాంతో.. గతంలో అత్యధికంగా 807 రేటింగ్‌తో మేగన్ షట్(ఆస్ట్రేలియా) రికార్డు కనుమరుగైంది. 2018 నవంబర్‌లో ఆనీస్ పేసర్ ఇన్నేసి రేటింగ్ పాయింట్లు సాధించింది. ఎనిమిదేళ్లు తిరిగే సరికి శ్రీ చరణి ఆమెను రెండో స్థానానికి నెట్టేసింది.

ఏడాదిలోనే నంబర్ 1

ఏడాది క్రితం అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన శ్రీ చరణి నంబర్ 1 ర్యాంక్ పట్టేసింది. నిలకడగా రాణిస్తున్న ఈ తెలుగమ్మాయి అంతర్జాతీయ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సొంతం చేసుకుంది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న పొట్టి వరల్డ్‌కప్‌లో తిప్పేసిన ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ టాప్ ర్యాంక్‌కు ఎగబాకింది.ఇంగ్లండ్‌పై (2025 జూన్ 28న) మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్లో అడుగుపెట్టిన చరణి.. తన స్పిన్ మ్యాజిక్‌తో టీమిండియా విజయాల్లో కీలకవుతూనే.. వ్యక్తిగతంగా తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంది. గతేడాది స్వదేశంలో 14 వికెట్లతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలవడంలో కీలకమైంది కడప బిడ్డ. తాజాగా ఆసియా కప్‌లో 12, ఆసియా క్రీడల్లో ఎనిమిది వికెట్లతో మెరిసింది చరణి.

అతడు ఛాంపియన్ స్పిన్నర్..

- వరల్డ్‌కప్ స్క్వాడ్‌లో కచ్చితంగా ఉండాల్సిందే.!



వన్డే ప్రపంచకప్ కోసం స్క్వాడ్ ఎంపిక ఆసక్తి రేపుతోంది. సన్నాహక సిరీస్‌లో అదరగొట్టిన ఆటగాళ్లకే మెగా టోర్నీలో అవకాశం లభించనుంది. బ్యాటింగ్ యూనిట్‌పై కాసింత స్పష్టత వచ్చినా.. స్పిన్ దళంలో ఎవరు ఉంటారు? అనేది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌పై తొలి వన్డేలో సునాయస విజయం అనంతరం మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్ బృందంలో కుల్దీప్ యాదవ్ను కచ్చితంగా తీసుకోవాలని బీసీసీఐకి సూచించాడీ స్పిన్ దిగ్గజం.ఉపఖండంలోనే కాదు విదేశాల్లోనూ జట్టు విజయాల్లో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తుంటారు. రాబోయే వన్డే ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలోనూ వికెట్ స్పిన్‌కు అనుకూలించే అవకాశముంది. అందుకని వచ్చే ప్రపంచకప్ భారత స్క్వాడ్‌లో కుల్దీప్ యాదవ్ ఉండాల్సిందేనని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. తొలి వన్డేలో కుల్దీప్ ప్రదర్శనను ప్రశంసించిన అశ్విన్ అతడొక ఛాంపియన్ బౌలర్ అని అన్నాడు.

'తిరువనంతపురం వన్డేలో కుల్దీప్ నాలుగు వికెట్లు తీశాడనేది మరచిపోండి. చాలామంది అతడు మళ్లీ సత్తా చాటిన మ్యాచ్ అంటున్నారు. కానీ, అదేమీ కాదు. అతడి ఖాతాలో దాదాపు 200 వికెట్లు ఉన్నాయి. అతడొక ఛాంపియన్ స్పిన్నర్. అతడు లేకుండా దక్షిణాఫ్రికా వెళ్లడం పొరపాటే అవుతుంది. కుల్దీప్ మంచి బౌలర్. అతడు అత్యంత ఉత్తమ బౌలర్‌గా ఉంటున్నాడు కూడా. కౌంటీల్లో ఆడిన కుల్దీప్ అక్కడ వికెట్లు తీశాడు. ఆ అనుభవంతో స్వదేశంలో విండీస్ బ్యాటర్లను బోల్తా కొట్టించాడు. కుల్దీప్‌ను ఎదుర్కోవడం సులువేమీ కాదు. అతడు చూపిస్తున్న రిథమ్ పట్ల చాలా సంతోషంగా ఉంది' అని అశ్విన్ పేర్కొన్నాడు.

4-40తో మ్యాచ్ విన్నర్‌గా

స్వదేశంలో రెచ్చిపోయిన భారత జట్టు తొలి వన్డేలో వెస్టిండీస్‌ను చిత్తు చేసి ఆధిక్యంలోకి వెళ్లింది. తిరువనంతపురంలో విండీస్‌పై భారీ విజయంలో విరాట్ కోహ్లీ సెంచరీతో పాటు కుల్దీప్ యాదవ్ బౌలింగ్ ప్రదర్శన చెప్పుకోదగ్గదే. మూడొందల దిశగా దూసుకెళ్తున్న ఆ జట్టును వరస వికెట్లతో అద్భుతంగా కట్టడి చేశాడీ చైనామన్ బౌలర్.అందుకని శతకవీరుడు కోహ్లీని కాదని అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. తాను మ్యాచ్ విన్నర్ అని కుల్దీప్ పలుమార్లు నిరూపించుకున్నప్పటికీ.. ఇంగ్లండ్ పర్యటనలో అతడిని పక్కన పెట్టేశారు. ఆపై అఫ్గనిస్థాన్‌తో ఒక టీ20లోనే ఆడించారు. కౌంటీల్లో రాణించిన అతడు వెస్టిండీస్‌పై అవకాశం రాగానే నాలుగు వికెట్ల(4-40)తో తన సత్తా చాటాడు. ఇరుజట్ల మధ్య రెండో వన్డే సెప్టెంబర్ 30, బుధవారం గువాహటిలో జరుగనుంది.

అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం..

హై జంప్‌లో కాంస్యం పట్టేసిన పూజ..!

ఆసియా క్రీడల్లో భారత్‌కు అథ్లెటిక్స్‌లో తొలి స్వర్ణం దక్కింది. వరసగా వెండి, కాంస్యాలకే పరిమితమైన మన అథ్లెట్లు 4ఐ400మీ మహిళల టీమ్ ఫైనల్లో పసిడి వెలుగులు విరజిమ్మారు. విద్య రామరాజ్, కిరణ్, ప్రాచీ, పూవమ్మలతో కూడిన మహిళల బృందం అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు మహిళల హై జంప్‌లో పూజ కాంస్యంతో మెరిసింది. మొత్తంగా.. ప్రస్తుతానికి భారత్ ఖాతాలో 51 పతకాలు చేరాయి.ఐచీ నగోయ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. షూటింగ్‌లో నీరూ ధండా పసిడి నిరీక్షణకు తెరదించగా.. అథ్లెటిక్స్‌లోనూ మన మహిళలు మెరిశారు. 4ఐ400మీ మహిళల రీలే ఫైనల్లో విద్య రామరాజ్, కిరణ్, ప్రాచీ, పూవమ్మ బృందం సూపర్ షోతో స్వర్ణం ఒడిసిపట్టింది. ఈ



ఎడిషన్ అథ్లెటిక్స్‌లో దేశానికి తొలి గోల్డ్ మెడల్ అందించిందీ చతుష్టయం. అంతకుముందు 4ఐ100 మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత బృందం మూడో స్థానంతో కాంస్యం ఒడిసిపట్టింది. గురిందెర్వీర్ సింగ్, అనిమేశ్ కుజుర్, స్నేహ శానువలి, హరితా భద్రాల టీమ్.. అదిరే ప్రదర్శనతో 49వ పతకం అందించగా.. కాసేపటికే పూజ హై జంప్‌లో కాంస్యంతో మెరిసింది. 4ఐ400మీ మహిళల రీలే ఫైనల్లో నంబర్ 1గా రావడంతో భారత్ ఖాతాలో స్వర్ణం చేరింది. మొత్తంగా.. భారత్ ఖాతాలో ప్రస్తుతానికి 51 పతకాలున్నాయి.



ఆ మాటకు అర్థం తెలిసింది!



'డ్రాగన్' చిత్రంతో యువతరానికి దగ్గరైంది అస్సామీ సొగసరి కయాదు లోహర్. ఇటీవల విడుదలైన 'ది ప్యారడైజ్' చిత్రంలో సుబ్బలక్ష్మిగా ఆమె ఆకట్టుకుంటున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమాలోని తన పాత్ర, దర్శకుడి పనితీరుపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'కథ చెప్పే సమయంలో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల 'నా వర్కింగ్‌స్టైల్ విభిన్నంగా ఉంటుంది.సినిమా విషయంలో నేను కాస్త 'మ్యాడ్'గా ఉంటాను. నాస్టైల్‌కు సిద్ధంగా ఉంటేనే ముందుకు రండి' అంటూ సున్నితంగా హెచ్చరించారు. సినిమా షూటింగ్‌లో దర్శకుడు పనితీరు ఏమిటో తెలిసింది. 'మ్యాడ్' అనే మాటకు అసలైన అర్థం తెలుసుకున్నా. అవుట్‌పుట్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తీవ్రంగా శ్రమిస్తాడాయన. ఈ సినిమాలో చేసిన పాత్ర పట్ల సంతోషంగా ఉన్నా' అని కయాదు లోహర్ ఆనందం వ్యక్తం చేసింది.

శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' నుంచి 'ఎత్తర ఎత్తు' సాంగ్ విడుదల!



టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్' . జానకిరామ్ మారెల్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.తాజాగా ఈ సినిమా నుంచి మూడో సింగిల్ అయిన ఎత్తర ఎత్తు లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యమందించగా, నల్గొండ గద్దర్ నర్సన్న ఆలపించారు. బాలు.ఎస్ కీస్ ప్రోగ్రామింగ్, లక్ష్మీనారాయణ టీమ్ లైవ్ రిథమ్స్, రాబిన్ సెబాస్టియన్ గిటార్ అండ్ బాస్ అందించగా, బాలు.ఎస్ మిక్స్ అండ్ మాస్టరింగ్ చేశారు. ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాధికా శరత్‌కుమార్, షైన్ టోమ్ చాకో, ఉపేంద్ర లీమాయ్ తదితరులు కీలక పాత్రల్లో పోషిస్తున్నారు. కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్పి మరియు కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై వెంకట కృష్ణ కర్ణాటి, సీత కర్ణాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

నానితో రొమాన్స్ చేయబోతున్న గోల్డెన్ బ్యూటీ..

-'బ్లడీ రోమియో'లో లక్కీ ఛాన్స్ ?

నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన మార్కెట్‌ను క్రియేట్ చేసుకుంటున్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ.. కొత్త దర్శకులతో ప్రయోగాలు చేయడానికి ఎప్పుడూ ముందుండే నాని, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'ఓజీ' ఫేమ్ దర్శకుడు సుజీత్‌తో నాని కలిసి పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.నాని--సుజీత్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ సినిమా ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. సినిమాలో నానికి జోడీగా టాలీవుడ్‌లో ప్రస్తుతం వరుస అవకాశాలతో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరిని తీసుకునే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమెతో సంప్రదింపులు జరుగుతున్నాయని సమాచారం.హర్యానాకు చెందిన మీనాక్షి చౌదరి మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టారు. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆమెకు 'హిట్ 2' మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఆ తర్వాత వరుసగా కీలక అవకాశాలు అందుకుంటూ టాలీవుడ్‌లో తన స్థాయిని పెంచుకున్నారు.'గుంటూరు కారం', 'సంక్రాంతికి వస్తున్నాం', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలతో మీనాక్షి చౌదరి మంచి విజయాలను అందుకున్నారు. దీంతో ఆమెకు టాలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం నాగచైతన్యతో 'వృషకర్మ'లో నటిస్తున్న ఈ భామకు ఇప్పుడు నాని సరసన నటించే అవకాశం దక్కితే అది ఆమె కెరీర్‌లో మరో కీలక అడుగుగా మారే అవకాశం ఉంది. ఇక నాని--సుజీత్ సినిమా కథాంశం కూడా చాలా కొత్తగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. యూకేలోని ఫుడ్ మాఫియా నేపథ్యంలో డార్క్ హ్యూమర్, యాక్షన్ అంశాలను కలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ ప్రపంచానికి సంబంధించిన కథలో నాని ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో కనిపించనున్నారని టాక్. నాని పాత్రలో చెఫ్‌కు సంబంధించిన షేడ్స్‌తో పాటు గ్యాంగ్‌స్టర్ తరహా లక్షణాలు కూడా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఒకే పాత్రలో విభిన్న కోణాలను చూపించే విధంగా సుజీత్ కథను సిద్ధం చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలకమైన పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. నాని, సుజీత్, పృథ్వీరాజ్ కాంబినేషన్‌కు తోడు మీనాక్షి చౌదరి కూడా భాగమైతే ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని 2027 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



విడుదలకు ముందే షాక్..

-ఆన్‌లైన్‌లో 'తెల్లకాగితం' సినిమా కంటెంట్ లీక్!



అక్టోబర్ 2న అట్టహాసంగా థియేటర్లలో విడుదల కావాల్సిన టాలీవుడ్ సినిమా 'తెల్లకాగితం' చిత్ర యూనిట్‌కు భారీ షాక్ తగిలింది. సినిమా విడుదలకు కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉండగా.. ఈ చిత్రానికి సంబంధించిన కీలకమైన కంటెంట్ ఆన్‌లైన్‌లో లీక్ కావడం సినీ వర్గాల్లో కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామంతో చిత్ర నిర్మాతతో పాటు టెక్నీషియన్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే ఈ వ్యవహారంపై స్పందించిన 'తెల్లకాగితం' చిత్ర యూనిట్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. సినిమాకు సంబంధించిన లీకైన కంటెంట్‌ను ఎవరూ డౌన్‌లోడ్ చేయవద్దని, సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని మరియు ఇతరులకు సర్కులేట్ చేయవద్దని ప్రేక్షకులను హృదయపూర్వకంగా కోరింది.మా చిత్రం 'తెల్లకాగితం'కు సంబంధించిన కంటెంట్ అనుమతి లేకుండా ప్రచారం చేయబడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ సినిమా కంటెంట్‌ను చట్టపరంగా లీక్ చేయడాన్ని, షేర్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. లీకైన కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని, డౌన్‌లోడ్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సినిమాను కేవలం థియేటర్‌లలోనే వీక్షించి మా చిత్రబృందానికి మీరంతా సంపూర్ణ మద్దతు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అంటూ తెల్లకాగితం చిత్ర బృందం ప్రెస్ నోట్ విడుదల చేసింది. సినిమా సక్సెస్ వెనుక ఎంతోమంది కష్టపడతారని, ఇలాంటి పైరసీ చర్యలు మరియు లీక్‌లు చిత్ర యూనిట్‌ను తీవ్రంగా దెబ్బతీస్తాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రేక్షకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, లీక్ అయిన వీడియోలను ఎంకరేజ్ చేయకుండా కేవలం థియేటర్లలోనే సినిమాను చూసి విజయవంతం చేయాలని సినీ పరిశ్రమ కోరుతోంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com